VISALAANDHRA VIJAYAWADA—Phone No. 376

విశాలాంధ్ర

రిజిష్టర్డు నెం. 6097. 4 పేజీలు : ఒక అణా

సంపుటి 2 ★ విజయవాడ : శుక్రవారం; మార్చి 12; 1954 ★ సంచిక 35

జపాన్-అమెరికా సైనిక సంధి ఆసియా శాంతికి ప్రమాదకరం

ఇజ్వెస్తియా పత్రిక విమర్శ

లండన్, మార్చి 10

జపానులో అమెరికా ఏర్పరుచున్న పరస్పర సైనికసహకార బదం జపాన్ ఫలితంగా మాస్కోప్రాచ్యంలో ఉద్రిక్తత ఇనుమడిస్తుందని 'ఇజ్వెస్తియా' నేడు విమర్శించింది. ఈ సంధి ఫలితంగా జపాను మరింతగా అమెరికా బానిస అవుతుందనీ, అమెరికన్ యుద్ధవ్యూహంలో ఇంకా ఎక్కువగా ఇరుక్కుంటుందనీ తెలిపింది.

అగ్రరాజ్య నాయకుల సమావేశానికి అమెరికా బద్ధ విముఖత

వాషింగ్టన్, మార్చి 10

కొందరు అగ్రరాజ్య నాయకుల సమావేశానికి తాను ఇప్పట్లో పూర్తిగా విముఖుడనని అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో అన్నాడు. ఇండోచైనా యుద్ధంలో అమెరికన్ నిపుణులెవరైనా చనిపోతే, అమెరికా కాసుకళ తీసుకొనే నిర్ణయంపై అమెరికా చర్య ఆధారపడి ఉంటుందన్నాడు.

రాష్ట్రంలో నీటి తీరువా నూటికి పాతిక చొప్పున హెచ్చింపు

కేరళలో అన్ని ప్రజాతంత్ర పార్టీల మిశ్రమ మంత్రివర్గం అవసరం

కాంగ్రెస్ మద్దతుతో ఏర్పడే ప్ర. సో. పార్టీ ప్రభుత్వానికి ప్రతిఘటన తప్పదని భారత కమ్యూనిస్టుపార్టీ పొలిట్‌బ్యూరో హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 10

"తిరువాన్కూర్ - కొచ్చిన్‌లో కాంగ్రెస్‌తో పోరాడిన అన్ని ప్రజాతంత్ర పార్టీల మిశ్రమ ప్రభుత్వం ఏర్పడడం అవసరం. అలాంటి ప్రభుత్వంలో కమ్యూనిస్టుపార్టీకి న్యాయమైన స్థానం వుండాలి. ఇదే ప్రజావాంఛ. దీనిని త్రోసిపుచ్చరాదు" అని భారత కమ్యూనిస్టుపార్టీ పొలిట్ బ్యూరో నేడొక ప్రకటనలో తెలిపింది.

కమ్యూనిస్టులతో ప్రమేయం పెట్టుకోరాదని కొందరు ప్రజాసోషలిస్టుపార్టీ అగ్రనాయకులు చేసిన ప్రకటనలను ప్రస్తావించి, "ప్రత్యామ్నాయ ప్రభుత్వం కావాలన్న ప్రజావాంఛకు ఇది వ్యతిరేకం" అని ఈ ప్రకటన పేర్కొన్నది.

"కాంగ్రెస్ మద్దతుతో ప్రజాసోషలిస్టుపార్టీ ఏర్పరచే ప్రభుత్వాన్ని కమ్యూనిస్టుపార్టీ సర్వవిధాలా ప్రతిఘటిస్తుంది. ప్రజాసోషలిస్టుపార్టీ మద్దతుతో నిలబడే కాంగ్రెస్ ప్రభుత్వానికీ, కాంగ్రెసు మద్దతుతో నిలబడే ప్రజాసోషలిస్టుపార్టీ ప్రభుత్వానికీ భేదంలేదని మా అభిప్రాయం. అలాంటి ప్రజాసోషలిస్టుపార్టీ ప్రభుత్వం ప్రజలత్రోసిపుచ్చిన కాంగ్రెసు విధానాలనే అనుసరిస్తుంది. అది కాంగ్రెసు ప్రభుత్వానికే మారుపేరుగా వుంటుంది. అట్టి ప్రభుత్వమే ఏర్పడితే, దానికి వ్యతిరేకంగా ప్రజలను కమ్యూనిస్టుపార్టీ సమీకరిస్తుంది.

తిరువాన్కూర్ - కొచ్చిన్‌లో ప్రజాతంత్ర ప్రభుత్వం ఏర్పడకపోతే ప్రజాసోషలిస్టుపార్టీ అఖిల భారత నాయకులనే అందుకు బాధ్యులుగా ప్రజలు ఎంచుతారని వారు గ్రహించాలి. తప్పులితాలు కూడా తీవ్రంగా వుంటాయి.

ఒక ఖచ్చితమైన కార్యక్రమం ప్రతిపదికపై ప్రజా - సోషలిస్టు పార్టీని ప్రభుత్వం నిర్మించవచ్చునని కొందరు వాదించవచ్చు. అదలు ప్రధానమయిన విషయం కార్యక్రమం మాత్రమే కాదు. దానిని ఆచరణలో అమలుపరచాలి. ప్రజలకు సహాయపడే చర్యలను దైనందిన పరిపాలనలో జరపవలసి. ఓటర్ల అభిప్రాయాన్ని ప్రతిబింబించలేని ప్రభుత్వం కమ్యూనిస్టుపార్టీని మినహాయించే ప్రభుత్వం, తన మనుగడకు కాంగ్రెసుపై ఆధారపడవలసి వస్తుంది. అలాంటి ప్రభుత్వం ప్రజలకేమీ మేలు చేయజాలదు.

ఇలాంటి ప్రభుత్వాన్ని కొన్ని వర్గాలవైనప్పటికీ కమ్యూనిస్టుపార్టీ బలపరిచితే, అది ప్రజలను మోసగించినవారిలో అవకాశం కలిగించినట్లవుతుంది. అందుచేత ఈ మార్గాన్ని కమ్యూనిస్టుపార్టీ అనుసరించదు.

ఈ పరిస్థితిలో ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం నిర్ణయం కోసం ప్రజలు ఆతురతతో ఎదురుచూస్తున్నారు. ఎంగిలాంటే, ఈ నిర్ణయం తిరువాన్కూర్ కొచిన్ ప్రజలకే కాక భారతదేశ ప్రజలందరికీ ప్రాముఖ్యత కలిగినదిగా వుంటుంది.

ఇక ఎన్నికల ద్వారా కాకుండా ప్రజావాంఛను త్రోసిపుచ్చడానికి కాంగ్రెస్ నాయకత్వం కాయశక్తులా ప్రయత్నిస్తున్నది. కాంగ్రెస్ కీలుబొమ్మగా శాసనసభకు నామినేట్ చేసిన 144 వ సెక్షన్ ప్రయోగించి. ఇలా అనేక కుట్రలకు పాల్పడుతున్నది. ప్రజలు ఆ కుట్రలను విఫలతతో, ధైర్యసాహసాలతో ఓడించాలి".

కేరళ రాష్ట్రంలో కేంద్ర మంత్రుల పర్యటన

ప్రజాసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, మార్చి 10

గత రెండు మాసాల్లో కేంద్ర ప్రభుత్వ మంత్రులు తిరువాన్కూర్ - కొచ్చిన్ రాష్ట్రంలో పర్యటించిన సమస్యపై నేడు ప్రజా సభలో ప్రభుత్వంపై ప్రశ్నలవర్షం కురిసింది.

కళ్యాణదేశాయ్ ఉపమంత్రి శ్రీ బి. ఎస్. సి. దాతార్ ప్రశ్నలకు సమాధానం చెప్పుతూ ప్రధానమంత్రి కాంగ్రెసు అధ్యక్షుడు హోదాలో 1954 ఫిబ్రవరిలో తిరువాన్కూర్ - కొచ్చిన్‌లో పర్యటించి అనేకసభల్లో ఉపన్యసించారని తెలిపారు ఇది కేవలం అనధికార పర్యటనమాత్రమే నన్నారు. ప్రయాణపుఖర్చులు ప్రభుత్వానివి కావని తెలిపారు.

ఆలాగే రైల్వేమంత్రి పర్యటించిన సభల్లో ప్రసంగించాలనీ, అరికూడా అనధికార పర్యటనేనని అన్నాడు.

పట్టిణ పరిక్షా శాఖామంత్రి, కార్మికశాఖ, సమాజసంక్షేమశాఖ, పరిశోధన శాఖల ఉపమంత్రులు అధికారికత్యానే పర్యటించారనీ, వారు కూడా బహిరంగసభల్లో ప్రసంగించలేదని తెలిపారు.

ఆనంతన బియార్ ఇలా ప్రశ్నించారు: పోలీసు. సి. ఐ. డి డిపార్టుమెంటులకు సంబంధించిన అనేకమంది ఉద్యోగులు తిరువాన్కూర్ - కొచ్చిన్ పెళ్ళాలు నెహ్రూ కాంగ్రెసు అధ్యక్షుడు హోదాలో పెళ్ళిపుస్తకాలా? ఇండియాప్రభుత్వం వారిని తరలించడం సరియైన పద్ధతేనా?

మంత్రి: ప్రధానప్రశ్నకు మీ ప్రశ్నకు సంబంధంలేదు.

కమ్యూనిస్టులతో ఎన్నికల ఒడంబడిక

ప్ర. సో. పార్టీకి "ముప్పు తెచ్చిందని" లోహియా లాపం

న్యూఢిల్లీ, మార్చి 11

ప్రజా సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం డాక్టర్ పి. సి. ఘోష్ అధ్యక్షతన నేటి ఉదయం ఇక్కడ సమావేశమై పార్టీ నిర్మాణ వ్యవహారాలనుగూర్చి చర్చించింది. తిరువాన్కూర్ - కొచ్చిన్ వ్యవహారాలపై రేపు చర్చజరుగుతుంది.

నేటి సాయంత్రం ఆలస్యంగా జరిగిన విలేకరుల సమావేశంలో డా॥ లోహియా మాట్లాడుతూ తిరువాంకూర్ కొచ్చిన్‌లో తమ పార్టీ, కమ్యూనిస్టులకు జరిగిన ఎన్నికల ఒడంబడికను ప్రజలు ఖచ్చితమైన ఒడంబడికగా భావించారని పేర్కొన్నారట. ఇప్పుడు ప్రజలకు అసలు విషయం తెలియవస్తున్నదని, ఏ ఏ మైనప్పటికీ ఈ ఎన్నికల ఒడంబడిక ప్రజాసోషలిస్టు పార్టీకి "ప్రమాదకర పరిస్థితిని" తెచ్చిపెట్టిందని అన్నారట.

అమెరికా-పాకిస్తాన్ సంధి కూడా డాక్టర్ లోహియా ప్రస్తావించి, ఆసియా రాజ్యాల విశ్వాసం అమెరికా ఎలా చెడగొట్టి చూస్తున్నదీ, కమ్యూనిజంపై ప్రజలలో ఎలాంటి భయాందోళనలు రేకెత్తిస్తున్నదీ ఇకముందట ప్ర. సో. పార్టీ ప్రచారంలో చెప్పాలని సూచించారట.

యు. పి. చెరకు ఉత్పత్తిదారులు పోరాటంద్వారా చెరకుధర హెచ్చింపును సాధించుకున్నందుకు వారిని అభినందిస్తూ ఒక తీర్మానం చేశారు.

ప్రజా సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గ సమావేశం

వివిధ సభ్యులచే అభిప్రాయాల ప్రకటన

మద్రాసు, మార్చి 12

ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం నేటి ఉదయం ఇక్కడ సమావేశమై, తిరువాన్కూర్ - కొచ్చిన్‌లో ప్రజా - సోషలిస్టు - విశ్వసంఘటన ప్రభుత్వ నిర్మాణ పట్ల తమ పార్టీ విధానాన్ని గూర్చి చర్చలు ప్రారంభించింది.

ఆచార్య కృపలానీ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. తిరువాన్కూర్-కొచ్చిన్‌నుంచి శ్రీ పట్టంతాను పిళ్ళై, బి. సి. కార్డిస్, ఎ. పి. విల్సన్, టి. యస్. రామస్వామి పిళ్ళైగార్లు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైనారు. మూడున్నరగంటల చర్చ తర్వాత సమావేశం మధ్యాహ్నానికి వాయిదాపడింది. మధ్యాహ్నం అంతిమ నిర్ణయం తీసుకోవచ్చునని భావించబడుతున్నది.

ప్రథమంలో శ్రీ తానుపిళ్ళై మాట్లాడుతూ, ఎన్నికల ఫలితాలను సమీక్షించినట్లు తెలుస్తున్నది. కాంగ్రెసేతర ప్రభుత్వం కావాలని ప్రజల కోరుతున్నారని కూడా చెప్పారట ఇతర రాష్ట్రీ, ప్ర. సో. పార్టీ నాయకులు కూడా తమ అభిప్రాయాలు వెలిబుచ్చారట. తర్వాత కేరళలో పర్యటించివచ్చిన అశోకమెహతా, డాక్టర్ పి. సి. ఘోష్, మంత్రివర్గ నిర్మాణావకాశాలను గూర్చి రిపోర్టు ఇచ్చినట్లు తెలుస్తున్నది.

సమావేశానంతరం ఆచార్య కృపలానీ పత్రికలవారితో మాట్లాడుతూ తామంతా తిరువాన్కూర్ - కొచిన్ పరిస్థితిని చర్చిస్తున్నామనీ, సాయంత్రం నిర్ణయం తీసుకొంటామని చెప్పారు. "చర్చలధోరణి ఆశాజనకంగా వున్నది" అన్నారు.

ప్రజాసోషలిస్టు - విశ్వసంఘటన మిశ్రమ ప్రభుత్వ నిర్మాణావకాశాలపై మీ అభిప్రాయం ఏమిటని ప్రశ్నించగా "మిటీ అభిప్రాయంతప్ప నాకు వేరే అభిప్రాయంలేదు" అన్నారు. కార్యవర్గం తీసుకునే నిర్ణయం సరళిని వివరించ నిరాకరించారు. నిర్ణయం మేమిటవుతుందో నాకు తెలియదు. కార్యవర్గములో ప్రతిఒక్కరూ తమ అభిప్రాయం ఇస్తున్నారు. నాఅభిప్రాయంఇంకా ఇవ్వలేదు. కమిటీ అభిప్రాయాలకు నేను కట్టుబడి వుంటాను" అన్నారు.

శ్రీ తానుపిళ్ళై ఇలా అన్నారు: "అసలు కార్యవర్గానికి ఒక అభిప్రాయంఅంటూ వుండాలి. అలాంటి అభిప్రాయం ఉంటుందో లేదో నాకు తెలియదు."

ఆంధ్రమంత్రివర్గ నిర్ణయం

కొబ్బరి, వేరుశనగ, పొగాకులపై అదనపుపన్ను

[విశాలాంధ్ర విలేఖరి]

కర్నూలు, మార్చి 11

ఆంధ్ర బడ్జెటులో ఏర్పడిన మూడుకోట్ల లోటును పూడ్చడంకోసం రైతులపై అదనపు పన్నులు విధించాలని ఆర్థికమంత్రి విశ్వనాథంగారు చేసిన సూచన మేరకు నీటి తీరువాను నూటికి 25 వంతును పెంచాలని ఆంధ్ర మంత్రివర్గం నిర్ణయించినట్లు తెలుస్తోంది.

నేడు మంత్రివర్గం సమావేశం అయి కొత్త పన్నులు ఎలా వుండాలి అనే విషయంపై సమాలోచనలు జరిపి ఈ నిర్ణయానికి వచ్చారు.

వ్యాపార పంటలైన కొబ్బరి, పత్తి, వేరుశనగ, పొగాకు, తమలపాకులపైన కూడా పన్నులధరం చేయాలనిని నిర్ణయించారు. కాగా తేనికాకు తప్ప మిగిలినవి అనేకమార్లు ఇంకా తేలలేదు. తర్వాత ఆదివారం తేలుతుందట.

అమ్మకంపన్నునుండి మినహాయింపు

అలాగే ఆహార పదార్థాలను అమ్మకంపన్నునుండి మినహాయించాలని కూడా నిర్ణయించినట్లు తెలుస్తోంది. చేనేత వస్త్రాలకు అమ్మకంపన్ను వుండదని ప్రభుత్వం లోగడనే నిర్ణయించారు.

మంత్రివర్గంలో సమాలోచనలు జరిగాయని కాని ఇదమిత్థమని ఇప్పటికీ కూడా ఒక నిర్ణయానికి రాలేకపోయారని తెలుస్తోంది. అందుకని ఆశామర్మన హరోశమాశేషానికి వాయిదా వేశారు

బడ్జెటుపై సాధారణ చర్చ పరిసమాప్తి

కర్నూలు, మార్చి 11

నేడు ఆంధ్ర శాసనసభలో బడ్జెటుపై సాధారణచర్చ ముగిసింది. నాయుడుగారం నాలుగుగంటలకు ప్రతిపక్ష నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు దాదాపు 45 నిముషాలసేపు ప్రసంగించారు. ఆతర్వాత ఆర్థికమంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు గంటసేపువచ్చిన జవాబుచెప్పారు రేపటినుంచీ డిమాండ్లవారీ చర్చ ప్రారంభమౌతుంది.

'విశాలాంధ్ర' పత్రికకు ప్రభుత్వ అడ్వర్టైజుమెంట్లు

ఆంధ్ర శాసనసభలో ప్రశ్నలు

కర్నూలు, మార్చి 11

విశాలాంధ్ర పత్రికకు కూడ ప్రభుత్వ అడ్వర్టయిజుమెంట్లు యిచ్చే టట్లు చూస్తానని ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంగారు నేటి ఉదయం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

ఆంధ్ర ప్రభుత్వం 11 వార్తా పత్రికలకు అడ్వర్టైజుమెంట్లు యిస్తున్నదనీ, ఆ పత్రికల జాబితా తనవద్దలేదనీ ప్రకాశంగారు శ్రీ స్వర్ణ వేమయ్యగారి ప్రశ్నకు జవాబిచ్చారు.

పిల్లలకుర్రి: తెలుగు భాషలో ప్రచురించబడుతున్న మూడు తెలుగు దిన పత్రికలకు ప్రభుత్వం అడ్వర్టయిజుమెంట్లు యివ్వడంలో ఎట్టి విచక్షణా పాటించకుండా వుంటున్నదా?

ముఖ్యమంత్రి: ప్రభుత్వం మూడు తెలుగుపత్రికలమధ్య భేదం చూపడం లేదు. భేదం లేకుండా ఎక్కడ యేం జేస్తే బాగుంటుందో అలా చేస్తున్నాం.

వావిలాల: ప్రభుత్వం ఏయే పత్రికలకు ఎంతెంత విరాళాలిస్తున్నది. ఆ పత్రికల సంఖ్యలేమిటి ఎంత?

ముఖ్యమంత్రి: ప్రభుత్వం పద్ద సమాచారం లేదు.

మోటూరి హనుమంతరావు: మూడు తెలుగు దిన పత్రికల మధ్య ప్రభుత్వం అడ్వర్టైజ్‌మెంట్లు ఇవ్వడంలో ఎట్టి విచక్షణ చూపబడదని హామీ యిస్తారా?

ముఖ్యమంత్రి: విచక్షణ చూపకూడదనే ప్రభుత్వ ఉద్దేశం.

జి యశోదమ్మదాదాడ్డి:- ప్రభుత్వం అడ్వర్టయిజుమెంట్లు యిస్తున్నదన్న 11 పత్రికల జాబితాలో విశాలాంధ్ర పేరు ఉన్నదా లేదా? లేకపోతే విశాలాంధ్ర పేరు ఆ జాబితాలో చేర్చుతారా?

విశాలాంధ్ర సాధనకై శాయశక్తులా కృషి

ముఖ్యమంత్రి ప్రకాశంగారి ప్రకటన

హైద్రాబాద్ విచ్ఛిత్తిని కోరుతూ ఉన్నతాధికార సంఘానికి ప్రభుత్వం వివేదికసమర్పిస్తుందనిహామీ

[విశాలాంధ్ర విలేఖరి]

కర్నూలు, మార్చి 11

విశాలాంధ్ర నిర్మాణానికి ఆంధ్ర ప్రభుత్వం తన శక్తి వంచన లేకుండా కృషిచేస్తుందని ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారు నేడు ఆంధ్ర శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రకటించారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ బి. కృష్ణమూర్తిరావుగారడిగిన ఒక ప్రశ్నకు సమాధానం యిస్తూ ఇతర రాష్ట్రాలలో వున్న తెలుగు ప్రజలు ఆంధ్ర రాష్ట్రములో చేరాలనే తమ కుతూహలాన్ని వెల్లడిస్తూ తమకాన్నో విన్న పాలు పంపుతున్నారని పంతులుగారన్నారు.

ప్రకాశం పంతులుగారిపైన సభ్యులు నలువైపులనుంచీ ఉపప్రశ్నల వర్షం కురిపించారు వాటన్నింటికీ జవాబిస్తూ ఆయన ఒక పెద్ద ప్రకటన చేశారు.

కమ్యూనిస్టుసభ్యులు శ్రీ మోటూరు హనుమంతరావుగారడిగిన ఒక ప్రశ్నకు జవాబు చెబుతూ, విశాలాంధ్రను త్వరలో నిర్మించాలని కోటిమంది తెలంగాణా ప్రజలు ముక్తకంఠతో కోరుతున్నప్పటికి ప్రభుత్వానికి తెలుసునన్నారు. తెలంగాణ ప్రజల సమైక్యతా భావాన్ని పూరించడానికి అవసరమైన చర్యలన్నింటినీ ప్రభుత్వం గైకొనదని శ్రీ ప్రకాశం పంతులుగారు జవాబిచ్చారు.

ఒక కాంగ్రెసు సభ్యుడడిగిన ప్రశ్నకు జవాబు చెపుతూ ఒరిస్సా, మద్రాసు మధ్యప్రదేశ్, మైసూరు మున్నగు యితర రాష్ట్రాలలోగల తెలుగువారు తమ తమ ప్రాంతాలను ఆంధ్రరాష్ట్రంలో చేర్చడానికి తమ కుతూహలాన్ని సేకరించే నిమిత్తం కమిటీలు ఏర్పరుచుకొన్నారని శ్రీ ప్రకాశంగారన్నారు. రాష్ట్రాల పునర్వ్యవస్థకు కోసం నియమితమైన ఉన్నతాధికార సంఘంవారికి కమ్యూనిటీల సమగ్రాన్ని సేకరించడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేకాధికారిని నియమించిందనీ ఆ ప్రత్యేకాధికారి యీ ప్రాంతీయ కమిటీలకు తోడ్పడతారనీ కూడా శ్రీ ప్రకాశంగారన్నారు.

హైద్రాబాద్ విభజన

తెలంగాణా ప్రజలు కోరుకున్నట్లుగ హైద్రాబాదు రాష్ట్రాన్ని విడగొట్టి విశాలాంధ్రను నిర్మించాలని కూడా ఈ ప్రత్యేకాధికారి ఉన్నతాధికార సంఘం వారికి సూచిస్తాడా అని శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు ప్రశ్నించగా

[మిగతా 4 వ పేజీలో]

విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ వ్యవహారాలు

తన అక్రమ "స్టే ఆర్డర్" ఉపసంహరణకు ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

[విశాలాంధ్ర విలేఖరి]

విజయవాడ, మార్చి 11

విజయవాడ మున్సిపల్ చైర్మన్ డాక్టరు చలపతిరావు గారిపై ప్రతిపాదించబడ్డ అవిశ్వాస తీర్మానాన్ని చర్చించేందుకు ఉద్దేశించబడ్డ కౌన్సిల్ సమావేశాన్ని నిలుపుదలచేస్తూ జారీ చేసిన "స్టే ఆర్డరును" ఆంధ్ర ప్రభుత్వం ఉపసంహరించుకున్నట్లు రూఢిగా తెలుస్తున్నది.

నిన్న ఆంధ్రమంత్రివర్గం యీ స్టే ఆర్డరుగూర్చి చర్చించి, స్టే ఆర్డరును జారీచేయడానికి తగిన కారణాలేవీ లేవని అభిప్రాయపడి, స్టే ఆర్డరును రద్దుచేయాలని నిర్ణయించినట్లుగ తెలుస్తున్నది. స్టే ఆర్డరుగూర్చి మంత్రివర్గం సమావేశంలో తర్జనభర్జన జరిగిందట. మంత్రి విశ్వనాథంగారు విజయవాడ చైర్మన్ చలపతిరావుగారిపట్ల పక్షపాతదృష్టితో యీ ఆర్డరు జారీచేసినట్లు కనబడుతున్నదని, ఇట్టి ఆదేశపరిశీలనద్వారా ప్రభుత్వ ప్రతిష్టను మంట గలిపారని ఒక మంత్రివర్గ సభ్యుడు వాపించినట్లుగ తెలుస్తున్నది.

స్టే ఆర్డరు రద్దు అవడంతో యిక తప్పనిసరి చలపతిరావుగారు తిరిగి కోర్టుకు వెళ్ళవలసిన ఆవశ్యకత నున్నదనీ సమీప భవిష్యత్తులో వారు కోర్టుకు వెళ్ళగలరనీ తెలుస్తున్నది. చలపతిరావుగారు కర్నూలు నుండి యింకా తిరిగివచ్చలేదు.

చలపతిరావుగారిపై అవిశ్వాస తీర్మానాన్ని రద్దుచేసి వేయాలని 26 మంది కౌన్సిలర్లు సంతకాలు చేసిన విషయం పాఠకులకు విదితమే.

త్వరలో విడుదల

భరణీవారి

★

చక్రపాణి

భానుమతి, నాగేశ్వరరావు, సి. యస్. ఆర్. రమణారెడ్డి, వంగర, సూర్యకాంతం

డైరక్షన్: రామకృష్ణ

డిస్ట్రిబ్యూటర్సు:

ఆంధ్రస్టేట్ : నవయుగఫిలిమ్స్, విజయవాడ - గుంటూరు

నైజాం : ఆల్ ఇండియా ఫిలిం కార్పొరేషన్ లిమిటెడ్ సికింద్రాబాద్

మైసూర్ : విజయటాకీ డిస్ట్రిబ్యూటర్సు బెంగుళూరు

1954 మార్చి 12 శుక్రవారం
విజయ సంవత్సరం
ఫాల్గుణ శుద్ధ
అష్టమి ప. 3-23
మృగశిర రా. 7-48

విశాలాంధ్ర

12-3-54 శుక్రవారం

అదనపు ద్రవ్య చెలామణీ

పంచవర్ష ప్రణాళిక చివరి రెండు సంవత్సరాల్లో – అంటే 1954 లోను 1955 లోను – రు. 500 కోట్లనుంచి రు. 600 కోట్ల వరకు అదనపు ద్రవ్యం చెలామణీలోకి వస్తుందని కేంద్ర ఆర్థికమంత్రి దేశముఖ్ పార్లమెంటులో వెల్లడించారు.

ప్రస్తుతం చెలామణీలోఉన్న రు. 1700కోట్ల ద్రవ్యంలో 3 వంతు అదనంగా చెలామణీలోకి వస్తుందన్నమాట.

ప్లానింగ్ కమిషన్ పంచవర్ష ప్రణాళిక అమలుజరిగేకాలంలో –అంటే ఐదేండ్లలో – రు. 290 కోట్ల అదనపు ద్రవ్యం చెలామణీలోకి వస్తుందని అంచనా వేస్తే, ఆ మొత్తం యిప్పుడు రు. 500 లేక రు. 600 కోట్లకు పెరుగుతుందని ఆర్థిక మంత్రి మాటలవల్ల స్పష్టమవుతోంది.

భారత ప్రభుత్వం యీ చర్యకు ఎందుకు పూనుకోవలసి వచ్చింది? దీనివల్లకలిగే ఫలితాలేమిటి? ప్రజలు దీన్ని బలపరచటమా మానడమా – అనే ప్రశ్నలు మనముందున్నాయి.

ప్రభుత్వం దేశంలో ఉత్పత్తి అయే మొత్తం సరకుల విలువకంటె అదనపు విలువగల ద్రవ్యాన్ని చెలామణీలోకి తీసుకురావడమే ప్రభుత్వోద్దేశం. ప్రపంచంలో పెట్టుబడిదారీ విధానం తలక్రిందులయే పరిస్థితి 1929-30 లో ఏర్పడ్డప్పుడు వివిధ పెట్టుబడిదారీ దేశాల ప్రభుత్వాలు యీ విధానమవలంబించాయి. రెండవ ప్రపంచయుద్ధం జరుగుతూన్న కాలంలో భారత ప్రభుత్వంతో బాటు అనేక ప్రభుత్వాలు యుద్ధరంగానికి కావలసిన సరకులు ఉత్పత్తి చేయడానికి ఈ మార్గమవలంబించాయి.

అంటే, అసాధారణమైన పరిస్థితి ఏర్పడినప్పుడే, అదనపు ద్రవ్యం చెలామణీలోకి తీసుకురావడం అవసరమవుతుందన్నమాట.

నేడు భారతదేశ పరిస్థితి ఏమిటి? కాంగ్రెసు ప్రభుత్వం యీ అసాధారణ చర్య ఎందువల్ల తీసుకోవలసి వచ్చింది?

ప్రభుత్వానికి పన్నులరూపంలోను, అప్పుల రూపంలోను విరివిగా ధనం చెల్లించవలసిన సంస్థానాధీశులు, భూస్వాములు, గుత్త పెట్టుబడిదార్లు పెద్దపెద్ద మొత్తాలు సంపాదిస్తూన్నప్పుడు, ప్రభుత్వం వారిమీద తక్కువ భారం మోపుతోంది. ఈదాపురణకు మరి దేశంలో జనవసారం, బట్ట, తేయాకు, పంచదార వస్తువుల పరిశ్రమల మీద యజమానులు సంపాదించే లాభాలు ఏటేటా పెరుగుతున్నాయి. 1939 లో వచ్చిన లాభం 100 అనుకుంటే, 1951 లో జనవసార పరిశ్రమ మీద వచ్చినలాభం 679; బట్టల పరిశ్రమమీద వచ్చిన లాభం 551; పంచదార పరిశ్రమ మీద వచ్చిన లాభం 421; కాగితం పరిశ్రమ మీద వచ్చిన లాభం 604 మొత్తం పరిశ్రమలన్నీ సంపాదించిన లాభాల మొత్తం 100 నుంచి 311 కు పెరిగాయి.

("ఈస్టర్న్ ఎకానమిస్టు": మార్చి 5, 1954). కానియీ పరిశ్రమలన్నీ కలిసి ప్రభుత్వానికి చెల్లించే ఆదాయపు పన్నులో మాత్రం పెరుగుదల కనబడదు. 1943 లో ఎంత ఆదాయపు పన్ను వసూలైందో 1954 లో కూడా అంతే వసూలవుతోంది. (1943: రు109 కోట్ల64 లక్షలు; 1954 అంచనా: రు. 109 కోట్ల 2 లక్షలు)

ఈవిధంగా అధిక లాభాలు సంపాదించే వారినుంచి కాంగ్రెసు ప్రభుత్వం తక్కువ పన్నులు వసూలు చేస్తుంది; ప్రజాసామాన్యంనుంచి కష్టమ్స్ పన్నులు, ఎక్సైజు డ్యూటీలు మొదలైన పరోక్షపు పన్నుల ద్వారా ఎక్కువ ఆదాయం రాబట్టుకొంటూంది. కష్టమ్స్ పన్నులవల్ల 1943 లో వచ్చిన ఆదాయం రు 26 కోట్ల 57 లక్షలు; 1954 అంచనా రు. 175 కోట్లు ఎక్సైజు డ్యూటీలవల్ల 1943 లో ఆదాయం రు 24 కోట్ల 94 లక్షలు; 1954 అంచనా రు. 92 కోట్ల 60 లక్షలు. ఇవిగాక, రాష్ట్ర ప్రభుత్వాలు అమ్మకపు పన్నులు, భూమిశిస్తు మొదలైన వాటిద్వారా ప్రజాసామాన్యం నుంచి వసూలుచేసే ధనం ప్రతి సంవత్సరం పెరుగుతోంది.

మరోవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ నిర్వహణకు, సైనిక ఖర్చుకు, విదేశాలకు చెల్లించవలసిన వడ్డీలకు, భూస్వామ్య వర్గాలకిచ్చే "నష్టపరిహారపు" మొత్తాలకు కావలసిన ధనం తగినంతగా వసూలవడంలేదు. ప్రజాసామాన్యం అదనపు పన్నులు చెల్లించగల స్థితిలో ఏనాడో నశించింది. ఇక ప్రభుత్వానికి మిగిలిన ముఖ్యసాధనాలు రెండు: విదేశసహాయం, అదనపుద్రవ్యచెలామణీ.

అమెరికా నుంచి ఎంతకఠిన షరతులమీద నైనా అప్పులు తీసుకోడానికి భారత ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ, ఈయేడు రు. 48 కోట్లకంటె ఎక్కువ ఋణం రాదని ఆర్థికమంత్రి తన బడ్జెటు ఉపన్యాసంలో తెలియజేశాడు. ఇక మిగిలింది అదనపు ద్రవ్యచెలామణీ మాత్రమే.

ప్రభుత్వం అదనపుద్రవ్యాన్ని చెలామణీలోకి తీసుకురావడం వల్ల సరకుల ధరలన్నీ పెరుగుతాయి. ఎంతఎక్కువ ద్రవ్యాన్ని చెలామణీలోకి తెస్తే అంత ఎక్కువగా ధరలు పెరుగుతాయి. ప్రజాసామాన్యం తక్కువ సరకులతో సంతృప్తి చెందవలసి వస్తుంది. ఆర్థికంగా అదనపు భారాలు మోయవలసి వస్తుంది. స్పష్టంగా చెప్పాలంటే, యిది ప్రజలు చెల్లించే ఒక విధమైన పరోక్షపు పన్ను!

ఈ రు. 600 కోట్ల అదనపు ద్రవ్యం వల్ల ధరలు అంతగా పెరగవనీ, "యీరామర్యపై తన కెట్టి నంబోళములేదు" అనీ, దేశముఖ్ పార్లమెంటులో తెలియజేశాడు. కాని గత అనుభవమేమిటో ఒకసారి చూదాం.

పంచవర్ష ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాల్లో రు. 75 కోట్లు అదనపుద్రవ్యం చెలామణీలోకి తేబడింది. మూడవ సంవత్సరంలో (1953) మరో రు 80 కోట్లు చేరినట్లు ఆర్థికమంత్రి తన బడ్జెటు ఉపన్యాసంలో తెలియజేశాడు. ఫలితం ఏమయింది? ధరలు అంతకంతకు పెరిగాయి. టోకు ధరలు 1950 లో 410; (1939 లో 100 అనుకుంటే) 1951 లో 435; 1952 లో 381; 1953 లో 405. ఆహారధాన్యాల ధరలు 1950 లో 416 ఉంటే, 1953 నాటికి 396 కు పెరిగాయి.

దీన్నే ప్రజల జీవన వ్యయ లెక్కల్లో చూదాం. మద్రాసులో జీవన వ్యయం 1950 లో 325; 1953 లో 351 (1936 లో 100 అనుకుంటే).

ఈ యేడు రు. 250 కోట్లు, వచ్చేయేడు మరో రు. 150 కోట్లు అదనంగా ద్రవ్యాన్ని చెలామణీలోకి తీసుకొస్తే ధరలు ఇంకా పెరుగుతాయనే విషయం స్పష్టం.

కాంగ్రెసు ప్రభుత్వం లండన్ లోని స్టర్లింగ్ నిల్వలను (రు. 742 కోట్లు) స్వాధీనం చేసుకుంటే, విదేశాలకు చెల్లించవలసిన వడ్డీలు వాయిదా వేస్తే, బ్రిటిష్ – అమెరికన్ పెట్టుబడుల మీద వచ్చేలాభాలను ఉపయోగించుకుంటే, అదనపు ద్రవ్యాన్ని చెలామణీలోకి తీసుకురావలసిన అవసరమూ లేదు. ప్రజలపై అదనపు భారాలు విధించనవసరమూ లేదు. కాని కాంగ్రెసు ప్రభుత్వం అట్టిమార్గ మవలంబించడానికి నిరాకరిస్తోంది.

పెట్టుబడిదారీ ఆర్థిక సంక్షోభం ఎంత విషమరూపం దాల్చిందో, దాని భారాన్ని ప్రజానీకం మీదికి నెట్టడానికి కాంగ్రెసు పాలకవర్గం ఎంత ప్రమాదకరమైన మార్గమవలంబిస్తున్నదో యిది తేట తెల్లం చేస్తూంది. ప్రజాశ్రేయస్సును కోరే వారెవరూ ఈ అదనపు ద్రవ్య చెలామణీ బలపరచజాలరు.

మంత్రులవాగ్దానాలు ఎండమావులు!

ఆంధ్ర బడ్జెట్ పై సభ్యుల విమర్శ

మద్యనిషేధాన్నితక్షణమే రద్దుచేయకపోతే లాభంలేదని కాంగ్రెసు సభ్యుని హెచ్చరిక

[విశాలాంధ్ర విలేఖరి]

కర్నూలు, మార్చి 10

రాయలసీమ అభివృద్ధికీ, విశాఖ శ్రీకాకుళం జిల్లాల అభివృద్ధికీ, మంత్రులు చేసిన వాగ్దానాలన్నీ ఎండమావులు లాంటివని ఈబడ్జెటు స్పష్టం చేస్తోందని నేడు ఆంధ్ర శాసనసభలో బడ్జెటుపై ప్రసంగిస్తూ పలువురు సభ్యులు విమర్శించారు. మద్యనిషేధాన్ని నిశ్శేషంగా రద్దుచేయాలని కోరారు.

నేటి మధ్యాహ్నం 2 గంటలకు ఆంధ్రశాసనసభ తిరిగి సమావేశమైన పుడు బడ్జెట్ పై సాధారణచర్చ కొనసాగింది.

శ్రీ చల్లా సుబ్బారాయుడు గారు ప్రసంగిస్తూ: చుక్కలు దేశం షాకు నిలయమై పోయిందని, ఇరిగేషన్ పథకాలు కలిగించి దేశాన్ని సుభిక్షం చేయాల్సిన ఆవశ్యకత ఎంతో వుందని అన్నారు.

"వ్యవసాయాభివృద్ధికీ కృషిచేయాలి ఏజన్సీప్రాంతంలోను, యితర చోట్లను పశుపోషణ విషయం శ్రద్ధ వహించాలి" అన్నారు.

ఎండమావులు

లోక్ పార్టీ సభ్యులు శ్రీ పుదరి శాస్త్రాచారిగారు మాట్లాడుతూ యిలా అన్నారు:

"ఆర్థిక మంత్రి విశ్వనాథంగారి పట్టుదల అమితమైనది. పోగా ఆయన ప్రతిపక్ష నాయకులంగా వున్నపుడు చెప్పిన మాటలు, నేడుపాటించ అంటున్న మాటలు పోల్చిచూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. చూడగా చూడగా నాకేం సందేహం కలుగుతుంది. అధికారం కుర్చీల మహత్మ్యమేమో విశ్వనాథంగారిని మార్చు.

మా విశాఖ, శ్రీకాకుళం జిల్లాలవారు మంత్రులందరూ దండయాత్ర చేశారు 2 కోట్లు మాత్ర మెదబల్లుతున్నామన్నట్లు ఉపన్యాసాలు యిచ్చారు. తీరా యీ బడ్జెట్ చూస్తే వారి ఉపన్యాసాలు కేవలం ఎండమావుల మాత్రమే నని స్పష్టమైంది.

అయితే ఒకవిషయంలో వారు కృతకృత్యులయ్యారు. అదేమంటే ప్రాజెక్టుల స్థానినిర్ణయం విషయంలో శాసన సభ్యుల మధ్య స్పర్థలు కల్పించడంలో మాత్రం కృతకృత్యులయ్యారు.

నిన్న ప్రభుత్వ పక్షానికి సంబంధించిన వక్తలు రాజాగారే గోదావరి కరదమేటలను గురించి వాయిదా తీర్మానం తెచ్చారంటే ప్రభుత్వం ఎంత గాభరుపుతుందో తెలుస్తోంది. మా విశాఖ జిల్లాలో జమీందారులు రద్దు చేసారుని చెబుతున్నారు. రైతులు కడగండ్లు తీరలేదు. త్వరలో మా జిల్లాలో పన్నుల నిరాకరణోద్యమం ప్రారంభించవలసి వస్తుందని నేను ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను."

పార్టీ బడ్జెటు

అనంతరం శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు (స్వతంత్ర – సత్తెనపల్లి) ప్రసంగిస్తూ బడ్జెటు అంతా తమ పార్టీ అభివృద్ధిని మాత్రమే దృష్టిలో పెట్టుకొని తయారుచేయబడిం దన్నారు.

వ్యవసాయసంస్కరణల ప్రసక్తి ఈ బడ్జెటులో లేదని విమర్శిస్తూ ఆయన వైనా వ్యవసాయసంస్కరణలను, వాటి మూలంగా ఆకళంలో కలిగిన ఆర్థికాభివృద్ధికి విపులంగా వివరించారు.

ఈనాందారీ కౌల్దారీ సమస్యను, ఇంజనీరుభూముల పంపిణీ సమస్యను ప్రస్తావించి ఆయన ప్రభుత్వ విధానాన్ని నిశితంగా విమర్శించారు.

జిల్లాబోర్డులను రద్దు చేస్తామంటు న్నారుగాని ఆవద్దుకి దఖర్చుమాత్రం తగ్గలేదని ఆయన అన్నారు.

రాజకీయ దృక్పథం మృగ్యం

శ్రీ బి. కృష్ణమూర్తిరావుగారు (కాంగ్రెసు) ప్రసంగిస్తూ బడ్జెటులో రాజకీయ దృక్పథం కానరాదనీ, లేదని విమర్శించారు.

మద్రాసు ముఖ్యమంత్రిగారు తమకు రావలసిన తక్షిణప్రాంతాలను రాబట్టుకొంటారని గవర్నరుగారిచేత ప్రసంగం చేయించారని, మనకు రావలసిన తెలుగు ప్రాంతాల ప్రసక్తి మన బడ్జెటులో లేకపోవడం శోచనీయమని ఆయన అన్నారు.

తన నియోజక వర్గంలో 15 మందల చెరువు అన్నారని, వాటిమరమ్మతుకు ప్రభుత్వం శ్రద్ధ వహించలేదని ఆయన అన్నారు.

పారిశ్రామిక అభివృద్ధికి ప్రాతిపదిక శూన్యం

తర్వాత శ్రీ చంద్ర పుల్లారెడ్డిగారు (కమ్యూనిస్టు) ప్రసంగిస్తూ ఆంధ్రదేశపురోభివృద్ధికి పురాణమైన ఇరిగేషన్, పారిశ్రామికాభివృద్ధులకు ఈబడ్జెటులో కొత్తదారిచూపలేదు లేదన్నారు. పాతవాటిని కూడా అమలు జరపడానికి నుండే హిస్తున్నారన్నారు.

గుంటూరులో కోట్ల రూపాయిల ఖరీదుచేసే పొగాకు నిలవ వుందనీ, వేలసెనగ, పత్తి మొదలగు వాణిజ్య పంటలకు సరైన ధరలూ ఎగుమతి సౌకర్యాలూ లేవనీ ఈ సమస్యలను పరిష్కరించకుండా కోటి రూపాయిల పన్నులు వేయడం మూలంగా ఈబడ్జెటు నిరాశా జనకంగా తయారయిందని శ్రీ పుల్లారెడ్డిగారు అన్నారు.

ఇరిగేషన్ శాఖలో లోపాలు

ఇరిగేషన్ శాఖలో లంచగొండితనం మితిమీరి ఉన్నదనీ ఇలాగే కంట్రాక్టర్ల దోపిడీ కూడా అంతులేకుండా వుందనీ ఆయన అన్నారు.

ఈశాఖను సక్రమంగా నడుపుతే ఇంతలోటు కనపడేది కాదన్నారు.

మద్యనిషేధాన్ని రద్దు చేయాలని తాము కాంగ్రెసు సభ్యులు కూడా చాలా మంది కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలెవరూ మద్య నిషేధాన్ని కోరడంలేదని రామమూర్తిమిటీ వారన్నమాటలను ఆయన ఉదహరించారు. కాని ప్రభుత్వం ఇందు మాటా కాదని, మద్యనిషేధాన్ని రద్దుచేయడంద్వారా పన్నే రోట్ల రూపాయలు సమకూర్చుకొని, కోటి రూపాయిల కొత్తపన్నులు విధించడాన్ని తాము నిరసిస్తున్నామన్నారు.

ఆయనింకా ఇలా అన్నారు:

నరబలి

లోటుబడ్జెటును పూడ్చడానికి ఎవరినో ఒకరిని "నరబలి" చేయాలి, అయితాను నెలుజు యోచించి విశ్వనాథంగారు తయారుచేసిన ఈ బడ్జెటులో రైతులను కొత్తపన్నులకు బలి చేసి పూనుకున్నారు.

ఈ నాడు ప్రభుత్వాదాయంలో నూటికి 22 వంతులకు పైగా రైతులు పన్నులు చెల్లించుకొంటున్నారు. పురలవారిపైన నే పన్నులు వేయడాన్ని మేం ఖండిస్తున్నాం.

ఈ కొత్త పన్నులు స్థూలంగా నూడు రకాలుగా వుంటాయని, వాటి ద్వారా కోటి రూపాయలు లభిస్తాయని విశ్వనాథంగారు చెప్పారేగాని ఏ యే పంటలపైన ఎంతెంత విధిస్తారో వివరించలేదు.

నీటి తీరువాపై పన్ను వేస్తామంటున్నారు. ఇప్పటికే నీటిపారుదలా అధికంగా వుంది. అలాంటప్పుడు కొత్త పన్నులు వేయడం భావ్యమా?

పేరుసెనగ, పత్తి, పొగాకు లాంటి వాణిజ్య పంటలపై కొత్త పన్నులు వేయుట కోచనీయమని పేరుగా చెప్పకలసిన అవసరంలేదు.

మద్రాసు శాసనసభలో అభివృద్ధి పన్నును తీవ్రంగా విమర్శించిన విశ్వనాథంగారు ఒక్కసారి ఈ వైపుకంచి ఆ వైపునకు పోయారు. ఆయన ఏ పన్నులనైతే విమర్శించారో ఆ పన్నులే ఇప్పుడు వేస్తున్నందుకు ఆయనను చూస్తే జాలికలుగుతోంది.

ఆ సమయానికి శ్రీ టి. లక్ష్మీనారాయణరెడ్డిగారు అధ్యక్షస్థానం అలంకరించారు.

గ్రామాల్లో "ప్రజాస్వామ్యం"

శ్రీ పుల్లారెడ్డిగారు తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ కాంగ్రెసు మంత్రులు గ్రామాల్లో ప్రజాస్వామ్యాన్ని ఎత "చక్కగా" పోషిస్తున్నారో వివరించారు. ఆయన ఇలా అన్నారు:

సంకిలిపాడ్కూరు తాలూకాలో సంజీవరెడ్డిగారి పార్టీకి చెందిన శ్రీ మద్దూరి సుబ్బారెడ్డిగారూ వారి వ్యతిరేక పార్టీ వారూ పిస్తోళ్ళతో కొట్లాడుకొన్నారు. అంతట సర్కిలు ఇన్స్పెక్టరు ఇరుపార్టీలవారినీ అరెస్టు చేసి విచారణచేయ పూనుకొనగా శ్రీ మద్దూరి సుబ్బారెడ్డిగారు సంజీవరెడ్డిగారి ద్వారా సర్కిలు ఇన్స్పెక్టరునూ, మరియు స్పెక్టరునూ టెలిగ్రాముల ద్వారా బదిలీచేయించారు. ఈవిధంగా ఈరాష్ట్రీయుల దైవందిన వ్యవహారాల్లో జోక్యం కలగ చేసుకొంటూవుంటే ఏ ఉద్యోగి న్యాయంగా తన ధర్మాన్ని నిర్వహించగలుగుతాడు?

కర్నూలులోని రాజీపాక్కంలో నెల్లూరు పెద్దారెడ్డిగారైన శ్రీ వై. సి. రెడ్డిగారు హోటల్ పెట్టుకొన్నారు. ఇందులకు మునిసిపల్ కౌన్సిలు అనుమతి కాని లైసెన్సుకాని లేదు. ఈ విషయాన్ని ఖండిస్తూ తీర్మానించారు కాని మంత్రుల ఆశీర్వాదాలతో ప్రారంభమైన ఆ హోటలుపైన చర్య తీసుకొనవలసి నాధులెవరు?

శ్రీ విశ్వనాథం: ఆ హోటలు పెట్టిన వారెవరు? ఎక్కడ పెట్టారు?

శ్రీ పుల్లారెడ్డి: అదెక్కడో కాదు ఇక్కడే – మన కర్నూలు పట్టణంలోనే.

శ్రీ వై. సి. రెడ్డిగారు కడప కోటిరెడ్డిగారికి ఒకరుడుపొరేసి హోటలు కట్టుకున్నారు. మున్సిపల్ కౌన్సిల్ వారు హోటలు యజమానిపై కేసు దాఖలు చేయాలనికూడా నిర్ణయించుకొన్నారు.

ఈవిధంగా ప్రతి చిన్న విషయంలోనూ మంత్రుల జోక్యం ఎక్కువ అయిపోయింది. దీన్నిబట్టి కాంగ్రెసు వారు ప్రజాస్వామ్యాన్ని ఎలా అమలు జరుపుతున్నారో అర్థం చేసుకొనవచ్చును.

అప్పటికి స్పీకరు శ్రీ వల్లపాటి వెంకటనారాయణగారు తిరిగి వచ్చి అధ్యక్షస్థానం స్వీకరించారు.

శ్రీ కడ్డాల శాఖరాజు గారు మాట్లాడుతూ ప్రజావసరాలను చూడకుండా రాజకీయ కక్షతో పనిచేస్తే యీ మంత్రివర్గం ఎక్కువకాలం నిలవదని హెచ్చరించారు.

మధ్యనిషేధ సమస్యపైన బాపట్ల భూములు సమస్యపైనా ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాన్ని ఆయన తీవ్రంగా నిరసించారు.

తీసు తీయని మాటలు

శ్రీ శాంతప్పగారు (కాంగ్రెసు) మాట్లాడుతూ ప్రభుత్వ హరిజనాభ్యుదయాన్ని గురించి తీయతీయని మాటలు చెపుతున్నారే కాని తదనుగుణమైన చేతలు కానరావడం లేదన్నారు.

శ్రీమాధవతిరాజులక్ష్మీనరసింహరాజు (కమ్యూనిస్టు) మాట్లాడుతూ యిలా అన్నారు:

పశ్చిమ గోదావరిజిల్లాలో కలపప్రాజెక్టు నిర్మాణానికి అక్కడి రైతులే అడ్డుగాయిస్తారని సునిశ్చిత ప్రకటించారు. కాని ప్రభుత్వం మాత్రం ఏమి నిర్ణయించిందో తెలియదు.

మైనర్ ప్రాజెక్టులు ప్రారంభించవలసిందే. కాని 'కొండనాలుకకు మందువేయబోతే ఉన్న నాలుక పోయిందం'నట్లు ఎక్కువ ఫలసాయం యిచ్చేవాటిపట్ల అశ్రద్ధ కూడదు.

నర్సాపురం తాలూకాలో 144 సెక్షన్

నర్సాపురంలో మోటారు యజమానులు కార్మికులపైదాడి ప్రారంభించారు. యజమానుల కుట్రలవల్ల కార్మికుల మధ్యతగాదాలు కల్పించబడ్డాయి. పైగా ప్రభుత్వం 144 సెక్షన్ ప్రయోగించింది. మేము బందరు రైతులకు జరపాలన్నా వీలులేకపోయింది.

కాకినాడ పెద్దాపురం రైలుమార్గంపై కూడా–స్త్రీలతోసహా– హింసప్రయోగిస్తోంది. ఒక స్త్రీని పోలీసులు జీరికొంగుపట్టుకొని తరాళించిపోతే ఆమె క్రిందపడి తన మానాన్ని రక్షించుకుంది.

ఆనుకత్రుల విషయం. జిన్నూరు ఆనుకత్రిలో హరిజనులకు ప్రవేశం లేదు. ఆ డాక్టరు బ్రాహ్మణుడు. ఇల్లూ, ఆనుకత్రి ఒకటే. అందువల్ల హరిజనులను దూరంగా వుంచుతాడు. ఇష్టముంటే దూరంగానుంటెట్టి, చేతిలో కాస్త మందుపోస్తాడు. లేపోతేలేదు. ఈ పరిస్థితి చక్కబడాలి.

అదనపు పన్నులు అనవసరం

తర్వాత శ్రీ కె. వి. వేమారెడ్డిగారు (కాంగ్రెసు) బడ్జెటును సమర్థిస్తూ ప్రసంగించారు. అయితే నీటి తీరువా హెచ్చింపు, వాణిజ్య పంటలపై పన్ను మినహాయింపుగా ఖర్చు తగ్గించుకొని లోటును తగ్గించవచ్చు నన్నారు. ప్రభుత్వ శాఖల్లో అనవసర పదవులు తగ్గించాలని కోరారు.

మధ్యనిషేధంవల్ల సభ్యులకూ ప్రజలకూ కొంతమంది మంత్రులకూ కూడా విశ్వాసం లేదనీ అందువల్ల రామమూర్తి కమిటీ నివేదికను తక్షణమే అమలు పరచాలనీ కోరారు.

మైనరు ఇరిగేషను ప్రాజెక్టులకు, ప్రాథమిక విద్యావిభాగానికి ఎక్కువ

(మిగతా 4 వ పేజీలో)

హరిజనులకు ఇండ్ల స్థలాలు

జాప్యం జరుగుతున్నట్లు అసెంబ్లీలో మంత్రి అంగీకారం

కర్నూలు, మార్చి 10

'లాండ్ అక్విజిషన్ ఆక్టు' సవరించితేనే తప్ప, పేద హరిజనులకు నివాసస్థలాల మంజూరును త్వరితగతి చేయడం సాధ్యము గాదని హరిజనశాఖా మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు నేడు ఆంధ్ర శాసనసభలో అంగీకరించారు.

నేడు ఆంధ్ర శాసనసభలో ప్రశ్నోత్తరాల కాలంలో హరిజనుల నివేశన స్థలాల మంజూరును గురించి కలుపుకు సభ్యులు ప్రశ్నలవర్షం కురిపించారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ గుర్నయ్యగారు వేసిన ప్రశ్నకు జవాబు చెబుతూ మంత్రి శ్రీ సంజీవయ్యగారు శ్రీకాకుళం జిల్లాలో 31 గ్రామాలలో 'లాండ్ అక్విజిషన్' కార్యక్రమం సాగుతోందనీ, 3 గ్రామాల్లో ప్రభుత్వ స్థలం స్వాధీనం చేయడం జరుగుతోందనీ, 24 గ్రామాలలో 'నోటిఫికేషన్లు' యిచ్చారనీ, 6 గ్రామాలలో ప్రాథమిక చర్యలు పూర్తి అయ్యాయనీ, కొనసాగుతూ అనే ఒక్క గ్రామంలో మాదు హరిజనులకు నివేశన స్థలం యివ్వడం జరిగిందనీ అన్నారు.

ఈ జవాబుపై వచ్చిన అనేక ఉపప్రశ్నలకు జవాబు చెప్పుతూ మంత్రిగారు 'లాండ్ ఎక్విజిషన్ ఆక్టు' సవరించితేనేతప్ప, హరిజనులకు నివేశన స్థలాల మంజూరు కార్యక్రమం త్వరితం చేయడం సాధ్యంగాదని అంగీకరించారు.

శ్రీ చంద్ర పుల్లారెడ్డి

కర్నూలులో క్వీన్సు పార్కు స్థలం పావుశాతానికు మంజూరు చేయడానికి నెలల వ్యవధి పట్టలేదే, హరిజనులకు యివ్వాలంటే మీకు సమస్యలు వస్తుండేవి కదే?

మంత్రి జవాబు: వారికి ఆ స్థలం పునర్విభజనగా యివ్వలేదు. మా రెట్టు ధరకు యిచ్చాం. వారు గృహ నిర్మాణ సంఘం నెలకొల్పుతూంటే, వారికి అప్పు మంజూరుచేశాం. పుల్లారెడ్డిగారు గారు కూడా హరిజనులకు అలాంటి సంఘాలు స్థాపించితే, నా బట్టుకు నేను ప్రభుత్వం అప్పు యిచ్చేలా చూస్తాను.

శ్రీ నాగిరెడ్డి

గృహనిర్మాణ సహకార సంఘాల పథకం ప్రకారం కార్మికులకు అప్పులు యివ్వడం జరుగుతోంది. కాని ఆ పథకం ప్రకారం కార్మికులు ఎక్కువగా వున్నారని మంత్రిగారికి తెలియదా? వారిని మరచి చుతారా?

మంత్రి: ఈ మధ్య మద్రాసు రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలకోసం ప్రత్యేకంగా రు 20 లక్షలు కేటాయించితే దమ్మిడీ ఖర్చుకాలేదు.

(వి. వి.)

ఆంధ్ర విద్యావంతి అసంతృప్తి అన్వేషణ!

శాసనసభలో శ్రీ పట్టాభి రామారావుగారి ఒప్పుకోలు

కర్నూలు, మార్చి 10

నేడు ఆంధ్రశాసనసభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కె. గోవిందరావుగారికి సమాధానం చెబుతూ విద్యాశాఖ మంత్రి శ్రీ బులుసు ప్రభాకర పట్టాభి రామారావుగారు ప్రాథమిక విద్యా విధాన పరిశీలనకు ఒక సంఘాన్ని నియమించామని, యీ నెలాఖరులోగా దీన్ని నెలలోనో నివేదిక ప్రభుత్వానికి సమర్పించబడుతుందనీ అన్నారు.

దీన్ని విద్యా 'సంవత్సరారంభం నుండి కొత్తవిధానం అమలు జరుపబడుతుందని కూడా ఆయన అన్నారు.

అదనపు ప్రశ్నలకు జవాబు చెబుతూ పైన పేర్కొన్న అభ్యర్థనను సమర్థించవలసిన శ్రీ నరసింహమూర్తిగారు నిరాకరించి, పరోక్షంగా శ్రీ కె. సత్యనారాయణగారిని నియమించాలని ప్రభుత్వం అడగ అంగీకారం అడిగినట్లు. కాని ఆయన అంగీకరించలేదు. ప్రస్తుతం అభ్యర్థనకాని అన్వేషణలో వున్నాం! (వి. వి.)

రాజకీయాలలో బట్టల కార్మికుల సత్యాగ్రహం చేస్తున్న సందర్భంలో 67 మంది కార్మికులు అరెస్టు చేయబడ్డారు.

తూర్పు పాకిస్తాన్‌లో పోలింగు

ఢాకాలో రెచ్చిపోయిన ముస్లిం లీగర్ల దుండగాలు

ఢాకా, మార్చి 9

తూర్పు బెంగాల్ (పాకిస్తాన్) ఎన్నికల సందర్భంలో నేడిక్కడ పోలింగు బూత్‌లవద్ద ప్రభుత్వ పక్షమయిన ముస్లిం లీగ్ అనుచరులకు, ప్రతిపక్షమయిన విశ్వ సంఘటన వారికీ కొట్లాటలు జరిగాయి.

ఒకచోట విశ్వసంఘటన ప్రచారకు డొకడు సంఘటన సభాదాలిస్తూంటే రెండవ పక్షంవారు కట్టుకు కొట్టడంతో కలభా ప్రారంభమయింది. ఆ యువకుడికి రక్షణ నిచ్చిన దుకాణాలను ముస్లిం లీగ్ మనుషులు కొల్లగొట్టాయి కూడా.

దీనిని అవకాశంగా తీసుకుని ప్రభుత్వం పంటకే సాయుధపైనిక దళాలను వీధుల్లోకి తెచ్చింది. నగరమంతటా పైనిక దళాలు గస్తీ తిరుగుతున్నాయి. 56 మందిని అరెస్టుచేశారు.

నేటి ఘర్షణల్లో నుమారొక డజను మంది గాయపడ్డారని అధికారుల ప్రకటన

పోలింగు నిన్న నే ప్రారంభమయింది. మొత్తం అయిదు రోజులు జరగవలసి ఉంది. నిన్న ఏలాంటి కలభాలేదు.

తక్కిన 13 జిల్లాలలోనూ పోలింగు ప్రశాంతంగానే సాగుతున్న దన్నారు.

నేటికలభాలు విశ్వ సంఘటన వారే ప్రాధ్యులనీ, నగరంలోని పోలింగు ఆఫీసర్లలో యెక్కువమంది విశ్వ సంఘటన అభ్యర్థుల పట్ల పక్షపాతంతో వ్యవహరిస్తున్నారనీ, ప్రభుత్వపక్ష మయిన ముస్లిం లీగ్ నాయకులు ప్రకటనలు చేశారు. తూర్పు పాకిస్తాన్ గవర్నరుకు ఫిర్యాదుకూడా చేశారు.

ఈ ఎన్నికలలో విశ్వ సంఘటన అఖండ విజయం సాధించడం ఖాయమనీ, అది పనిగట్టే, కక్షతో ముస్లిం లీగ్ వారు అల్లర్లు రెచ్చగొట్టజూస్తున్నారనీ సంఘటన నాయకుడయిన షహీద్ సుహ్రావర్దీ అన్నాడు.

కెన్యాలో నిరపరాధుల హత్యలు

మొన్న 40, నిన్న 26

నైరోబీ, మార్చి 9

కెన్యాలో మౌమాల్ నేటివులతో బ్రిటిష్ సైనికులు ఈనెల మరొక 26 మందిని హత్యచేశారు. "మౌమాలతో నిరంతర సాయుధపోరాటంలోనే వీరిని చంపాము"ని చెప్పుకుంటున్నారు. నిన్నను ఇలాగే నలభైమందిని చంపారు.

ఈ హత్యాకాండ ప్రతిరోజూ సాగుతుంది.

"కమ్యూనిస్టులూ కాంగ్రెసూ ఒకటే"

ఏ పార్టీతోనూ మిశ్రమ ప్రభుత్వానికి ఒప్పుకోమని లోహియా అభిభాషణ

మద్రాసు, మార్చి 9

"నాకు సంబంధించినంత వరకూ తిరువాన్కూర్ – కొచ్చిన్‌లో కమ్యూనిస్టులతోగాని, కాంగ్రెస్ పార్టీతోగాని మిశ్రమ ప్రభుత్వ నిర్మాణం సాధ్యం కాదు" అని ప్ర. సో. పార్టీ కార్యదర్శి డాక్టర్ లోహియా నేడిక్కడ పత్రికలవారితో చెప్పారు.

ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గ సమావేశానికి హాజరవటానికి డాక్టరులోహియాఇక్కడకువచ్చారు. కమ్యూనిస్టులే స్వయంగా ప్రభుత్వం నిర్మించటానికి తమకు అభ్యంతరంలేదనీ ఆయా సమస్యలనుబట్టి ఆ ప్రభుత్వాన్ని తాము బలపరుస్తామని ఆయన చెప్పారు.

"కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు నా దృష్టిలో ఒకే విధంగా వున్నాయి. వాటిలో ఏమీ చిత్తశుద్ధి కనుస్తోలేదు" అని డాక్టర్ లోహియా అన్నారు. ఇతర పార్టీలు ప్రభుత్వ నిర్మాణాన

కౌలుదారీ చట్టం పేరుతో రైతుల్ని బేదఖల్ చేసే హక్కు

హైద్రాబాద్ శాసనసభలో ప్రతిపక్ష సభ్యుడు శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి విమర్శ

[విశాలాంధ్ర విలేఖరి]

హైద్రాబాద్, మార్చి 9

"కౌలుదారీ చట్టంపేరుతో వేలాది రైతుల్ని బేదఖల్ చేసి ఆ భూమిని భూస్వాములకు పంచిపెడుతున్నారు" అని హైద్రాబాద్ శాసనసభలో ప్రతిపక్ష సభ్యుడు శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డిగారు బడ్జెటుపైసాధారణ చర్చలో ప్రభుత్వ విధానాన్ని విమర్శించారు.

నిన్న బడ్జెటుపై సాధారణ చర్చ సాగిస్తూ శ్రీ వి. డి. దేశపాండే ఉపన్యసించిన తర్వాత యు. పి. పి నాయకుడు శ్రీ రాజారామ్ తన ఉపన్యాసంలో ఇలా అన్నారు:

రాజారాం

"అధికారంలోకి రక్షేముందు మీరు చెప్పిన మాటలన్నీ ఓసారు గుర్తుచేసుకోండి. మీ ప్రభుత్వం వెనక్కి పోతూంటేగాని, ముందుకు నడవడం లేదని ఖచ్చితంగా చెప్పగలం.

"ప్రజల్ని పీల్చి డబ్బు పోగుచేయడమే ఈప్రభుత్వం ఆదర్శం. భూమి సంస్కరణలను గురించి కొన్ని సూచనలు మేముచేశాం. అదే అమలుజరుపుతే ఈనాటికి పుష్కలత్తిరెట్టింపు అయి వుండేది. కాని ప్రభుత్వం అల్లా చేయలేదు. ప్రతిపక్ష పార్టీ లన్నిటికీ ఒకే కర్రతో దూరంగా తరుముతూంది.

ప్రభుత్వంలో వున్న వారు కమ బంధువులకీ, స్నేహితులకీ పెద్ద జీతాలు పెద్ద ఉద్యోగాలను ఇచ్చారని మేంచెప్పాం. వళ్ళు మార్చాలన్నా ప్రభుత్వం మార్చి లేదు. లంచగొండితనాన్ని నిలుపు చేస్తే ప్రభుత్వ ఆదాయం పెరుగుతుందన్నాం. కాని దానిని నిలిపేటందుకై ప్రభుత్వం చేస్తున్నది శూన్యం.

"ప్రధాన పరిశ్రమల్ని స్వాధీనపరుచుకోవాలి. గ్రామీణ పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వాలి ప్రజాశక్తిని కార్యరూపంలో పెట్టాలి. కానిఅదేమీ జరగడంలేదు. చమురులో విద్యుచ్ఛక్తి కటిరపరిశ్రమలకిస్తే వాని అభివృద్ధి సాధ్యం. అటువంటిదేదీ బడ్జెటులోకి పడలేదు. దానికి ప్రాజెక్టులనిర్మాణంజరగాలి. అట్టిపనీ జరుపబడలేదు మిశ్రమ ఆర్థికవిధానం పేరుతో రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం వచ్చే పరిశ్రమలను వ్యక్తులకిచ్చి దోచుకొని జేబులు నింపుకొనేందుకు అవకాశం కలిగిస్తున్నారు."

కంచనపల్లి వెంకట్రామారావు

శ్రీ కంచనపల్లి వెంకటరామారావు (ఫ్రంట్) గారు ఉపన్యసిస్తూ విద్యా విషయంలో ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా విమర్శించారు.

"బేసిక్ విద్యా విధానం పేరో కాంగ్రెసువారి వేల తిక్కలను ప్రజలు సెత్తిన రద్దుకున్నారు. దేశంలోని ప్రముఖ విద్యావేత్తల అభిప్రాయాలు తీసుకోకోటంలేదు ప్రయత్నమే లేదు. వర్ణ విభేదాలను విచ్ఛేదం చేస్తామని కంకణం కట్టుకొన్న కాంగ్రెసు బేసిక్ విద్యమీదేగా వర్ణ విభేదాలను భాయం చేయడానికి ప్రయత్నిస్తూంది. దీనివలన చాల నష్టం కలుగుతూంది.

"రాష్ట్రంలో ఆరోగ్యశాఖ నుంచి ప్రభుత్వోద్యోగులపై ఎన్నో ఆరోపణలు వస్తున్నాయి. వానిని ప్రభుత్వం విచారించదు. ఎవరా ఆరోపణచేశారు? ఎవరిమీద? ఆ రెండూ చూసి వానిని మూలపెట్టేస్తున్నారు. ఈ విధానం పోవాలి.

"శాసనసభకు సంబంధించిన పనుల కోసం ముద్రణాలయానికి లక్ష రూపాయలు పైగా ఖర్చుచేస్తున్నారు. దానితో ఒక ప్రెస్సునే ఎందుకు పెట్టకూడదు?"

రతన్‌లాల్ కొఠేచా

శ్రీ రతన్‌లాల్ కోఠేచా (కాం.) బడ్జెటును సమర్థిస్తూ ఉపన్యసించారు. బడ్జెట్ చాల తెలివిగా తయారు చేయబడిందని చెప్పారు.

గోపిడి గంగారెడ్డి

సోషలిస్టు సభ్యుడు గోపిడి గంగారెడ్డిగారు (తెలంగాణ) ప్రస్తుత ప్రభుత్వపు లక్షణాన్ని చిల్లిగవ్వతో సరిపోలేదే ప్రభుత్వంతో పోల్చారు. ఇన్లీమునాని శాసనసభ్యులకు వారి స్వప్రయోజనాలతో బడ్జెటు ప్రతిపాదనలను ఆమోదింపజేయడానికి ప్రభుత్వంవద్ద డబ్బు లేదనుకుంటారని, 16 కోటి రూపాయలు జీతాలు, భత్యాలు కూడా సరిగా చెల్లించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేయలేదు. ఇలా అన్నారు.

పైగా కౌలుదారీచట్టం పేరుతో వేలమంది రైతులను బేదఖల్ చేసి, ఆ భూములను భూస్వాములకు పంచిపెడుతున్నారు."

వారు కోర్టులకు పైగా ఖర్చుచేసి నిలుపుకున్న పోలీసులు రాష్ట్రంలో అల్లరులు సృష్టిస్తున్నారనీ, జీతాలు వినయాలల్లో చాల ఇబ్బందులు కలిగిస్తున్నారన్నారు. అడి వరకే కొంతమంది మీద పెట్టలేదు, కోర్టులలో కొట్టివేయబడిన కేసుల్ని కొత్తకొత్త వారిమీద పెడుతున్నారనీ, ఆయుధాల కేసులు పెట్టడం లేదంటూన్న ప్రభుత్వం నిజానికిఇప్పుడు పెడుతూన్నవన్నీ ఆయుధాల కేసులే వస్తాయని. చిన్న వుద్యోగులను మాడ్చి పెద్ద ఆఫీసర్లకు జీతాలు నివ్వరాదన్నారు.

"రజాకార్ పోరాటకాలంలో కమ్యూనిస్టుపార్టీ అనేక గ్రామాల్లో సూతులు తవ్వించింది. చెరువుల బాగు చేయించాం. కారణం ప్రజాసహాయం నూరుకుడడమే. మీరు ప్రభుత్వంలో వున్నా, ధనంవున్నా ప్రజాసహాయం లేదని మీ గొడవ.

"మేము ప్రభుత్వంతో సహకరించడానికి సిద్ధంగా వున్నాం. కాని అన్ని విషయాల్లోనూ సమర్థించం. ప్రతిపక్షాల సాయంతో బడ్జెటుతయారు చేయవలసొస్తే మీకు పుట్టగతులుండవు"

వి. బి. రాజు

శ్రీ వి. బి. రాజుగారు (కాంగ్రెస్) సూటిగాడుతూ ఇలా అన్నారు:

"గడచిన 8 ఏళ్ళలో మన ఖజానా నిలవనుండి రమారమి 14 కోట్లు ఖర్చు చేశాం. తమ ఏడాది ఉన్న నిలవంతా అయిపోయి ఇంకాఅప్పుచేస్తామని తెలుస్తూంది. ఆదెంతవరకు నిజమో చెప్పాలని నాకోరిక. నాదిచారంఅంతా రోర్కుంటిల్యులను గూర్చి. గత్రమే 5 ఏళ్ల క్రమశిక్షణాలంలో రు. 50 కోట్లుఖర్చు వున్నప్పుడు లోటు బడ్జెట్ వుండుంది. అయినా ప్రభుత్వం యింకా ఎందుకు ఎక్కువ వన్నులు వేయడం లేదో తెలీదు.

ప్రతిపక్షం యొక్క విజ్ఞప్తులను కాంగ్రెసు గమనించడం లేదనుకోవద్దు. ప్రభుత్వం గమనించేటట్లు మేముప్రత్తిపి చేస్తున్నాం. పన్నులు తగ్గిస్తే వోట్లు రావు పనులు జరగాలి అది ముఖ్యం.

"మనం బజారులో నూటికి నాలుగు వడ్డీకి తెచ్చిన 5 కోట్లు రూపాయలు స్టేటు బ్యాంకులో వెయ్యకుండా పోతున్నారు. దానిమీద ఎత వడ్డీ వస్తుంది?

"బడ్జెటు శాలంలో పరిపాలన శాఖపై తక్కువ ఖర్చు చూపి, జీవాభివృద్ధిశాఖలపై ఎక్కువ చూపడం, చివరికి పరిపాలన శాఖపై హెచ్చు ఖర్చుచేసి, జీవాభివృద్ధి శాఖలతో ఖర్చు తక్కువ చేయడం ఈ మూడేళ్ళనుంచీ కనబడుతూంది. అది ఒక మాయాల్లో యేమో, న్యూక్యూ, హాస్పిటుళ్ళూ బోలెడన్ని. అవసరం అయినపుడగా ఆ శాఖల కిచ్చిన డబ్బులో మిగల్చడం ఎందుకు జరుగుతూంది?"

నందికొండ ప్రాజెక్టు ఎత్తు

హైద్రాబాద్ మంత్రి వివరణ

హైద్రాబాద్, మార్చి 9

నేడు ప్రశ్నోత్తరాల సమయంలో హైద్రాబాద్ పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ మేళ్కోటే నందికొండ ప్రాజెక్టు ఎత్తును తగ్గించాలనే దృష్టిధాన్ని తమ ప్రభుత్వం తెలుపలేదన్నారు. నందికొండలో పాటు ఏలేశ్వరం మొదలయిన చోట్ల ప్రాజెక్టు నిర్మాణాల మంచిచెడ్డల్ని రెండు ప్రభుత్వాల ఇంజనీర్ల సభలో సాధారణ రూపంలో చర్చించబడిందేగాని తమ ప్రభుత్వం నందికొండ నిర్మాణం విషయమై సుక్ష్మమైన నిర్ణయం తీసికోవలసి వున్నదని అన్నారు.

హైద్రాబాద్ ప్రభుత్వానికి నైజాం నవాబు అప్పు

చెల్లింపుపై శ్రీ బి. వి. రాజు సూచన

హైద్రాబాద్, మార్చి 9

నిజాంనవాబు వర్గమంతా హైద్రాబాదు ప్రభుత్వం అప్పులతోనున్న 18 కోట్ల రూపాయలలోనూ కొద్దిభాగాన్ని మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తే అప్పులన్నీ తీర్చివేయగలదని హైద్రాబాదు ప్రభుత్వం నిజాంనవాబుతో ఒకఒప్పందానికి రావాలని మాజీ కార్మికమంత్రి శ్రీ వట్టూరి నరసరాజుగారు నేడు హైద్రాబాదు శాసనసభలో కోరారు. రాజుగారు బడ్జెటుపై సాధారణచర్చలో మాట్లాడుతూ హైద్రాబాదు ప్రభుత్వాన్ని నెల్లడిలేసారు నైజాం నవాబు చెట్టిన అప్పులపై నవాబు కడ్డీ చాల నష్టదాయకం.

కూడ వసూలు చేయవలసివున్నదని తమకు తెలుస్తున్నదని శ్రీ రాజుగారు చెప్పారు. రాజుగారిలా యిలా చెప్పారు:

పోలీసుచర్య తరువాత హైదరాబాదు ప్రభుత్వ పరిస్థితం భారీ అయింది. అప్పుడు ప్రభుత్వ నిర్వహణకు నైజాం నవాబు ప్రభుత్వానికి రూ 4½ కోట్లు అప్పుపెట్టాడు. రూ 18 కోట్ల అప్పులోను యీ రూ 4½ కోట్లు చేరివున్నాయి. దాని మీద వడ్డీపట్టి చెల్లించడం ప్రభుత్వానికి చాల నష్టదాయకం.

కమ్యూనిస్టు నాయకులు ఇండ్లపై అర్ధరాత్రిదాడులు

తణుకు తాలూకా ఆలమూరులో పోలీసు అధికారి థామస్ స్వైరవిహారం

ఆలమూరు, మార్చి 19

తణుకు తాలూకా ఆలమూరు గ్రామంలో 8 వ తేదీ రాత్రి పూట అసిస్టెంటు డి. ఎస్. పి. థామస్ నాయకత్వాన నర్సాపురం సర్కిల్ ఇనస్పెక్టరు; పెనుగొండ సబిన్ స్పెక్టరు మరి నలభైమంది స్పెషల్ సాయుధ పోలీసులు కమ్యూనిస్టు నాయకుల ఇండ్లపై దాడిచేశారు.

తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ పెన్మెత్స నరసింహరాజుగారి యింటిమీద వీరు అకస్మాత్తుగ ముందు దాడి జరిపి, నిద్రలోనున్న వారందరిని లేపారు. శ్రీ నరసింహరాజుగారు యిదేమిటని అడిగితే "మోటారు కార్మికులు మీ యింట్లో దాగున్నారని సోదా చేస్తున్నాం" అన్నారు.

"దత్తు అనే మోటారు వర్కరు ఎక్కడ వున్నాడు రా" అంటూ ఎ. డి. ఎస్. పి. థామస్ పొగరుమోతుతనంగా దుర్భాషలు మొదలుపెట్టాడు శ్రీ నరసింహరాజు, తమ అమర్యాదకరమైన వైఖరికి తీవ్ర అసమ్మతి తెలియజేశారు. ఆమోటారు వర్కరుగురించి తనకేమీ తెలియదని చెప్పినప్పటికి వినిపించుకోకుండా పోలీసులు వారిని అరెస్టుచేసి లారీలదగ్గర తీసుకుపోయారు.

ఇదేకు స్థానిక కమ్యూనిస్టు నాయకులు శ్రీ లక్ష్మీనారాయణరాజు, సత్తిబుల్లెబ్బాయి, సత్తి కృష్ణారెడ్డిగార్ల ఇండ్లమీదపడి సోదాలు జరిపారు.

ఒక మోటారు వర్కరుకు ఏదో కేసు సందర్భంలో జామీను యిచ్చాడనే నెపంతో గొట్టుముక్కల చిన నరసింహరాజుగారినికూడా పోలీసులు అరెస్టుచేసి లారీలో ఎక్కించుకొని తీసుకు వెళ్లారు.

ముందుగా ఏవిధమైన నోటీసు ఇవ్వకుండా జామీనుదార్లను తీసుకొని పోవటం, వారంట్లు లేకుండా అర్ధరాత్రిల్లు అరెస్టులు, సోదాలు సాగించటం ప్రజలలో తీవ్రమైన ఆలజడి కల్గించింది.

దాడికి నాయకత్వం వహించిన ఎ. డి. ఎస్. పి. థామస్ ఇటీవలనే ఈ ప్రాంతాలకు రప్పించబడినాడు. (వి.వి)

నర్సాపురం మోటారు కార్మికులపై కేసులు

ఉపసంహరించుకోవాలని నెల్లూరునుండి టెలిగ్రాంలు

నెల్లూరు, మార్చి 9

నెల్లూరుజిల్లా మోటారు కార్మిక సంఘంవారు నిన్న సమావేశమై నర్సాపురం మోటారు కార్మికులపై మోపబడిన కేసులను ఉపసంహరించుకోవలసిందిగా తీర్మానించారు. ఉప ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారికి ప్రతిపక్ష నాయకులు నాగిరెడ్డిగారికి టెలిగ్రాములు పంపారు.

దమ్మన్నపేట గ్రామంలో గూండాల రౌడీతనం

అరికట్టాలని అధికారులకు గ్రామ ప్రజల విజ్ఞప్తి

పర్కాల, మార్చి 9

వర్ధన్నపేట తాలూకా దమ్మన్నపేటలో గ్రామ కమ్యూనిస్టు కమిటీ యాజమాన్యాన వెయ్యన్నను ఊరేగింపు బహిరంగ సభ యేర్పాటు చేయబడినాయి. ఊరేగింపు అనంతరం శ్రీ సర్వత్యాగారి ఇంటికెదురుగా ఎర్రజెండా ప్రతిష్టాపన చేయడంకూడా జరిగింది.

ఇది గ్రామంలోని పటేల్, పట్వారీలకు, రెడ్డిప్రభువులకుగిట్టలేదు. గూండాలను పోగుచేసి అల్లరి చేయించి, జండాను ఊడదీసి అక్కడవున్న వారిని విచ్చలవిడిగా కొట్టారు. రైతు సంఘ కార్యకర్తలు, పార్టీ సానుభూతిపరుల ఇండ్లపై దాడిచేసి తంతామని బెదిరించారు. ఈసందర్భంలో శ్రీ చందయ్య శ్రీ మహమ్మదాలీ అను రైతుసంఘ కార్యకర్తలకు బలమైన దెబ్బలు తగిలాయి.

ఈ ఘటనను గురించి వెంటనే దర్యాప్తు జరిపి గుండాలను శిక్షించాలని గ్రామ ప్రజల తరఫున పైఅధికారులకురిపోర్టు చేయడం జరిగింది. (వి. వి)

పార్వతీపురం

పార్వతీపురం ఇండ్ల, బండ్ల యజమానుల ఇటీవల శ్రీ అయ్యగారి జగన్నాథరావుగారి అధ్యక్షతన సమావేశమై, అద్దెల నిలవలపై ఇండ్లవన్నుపెంచడానికి ఆమోదించిన పంచాయితీ బోర్డువారి చర్యను నిరసించారు. పంచాయితీ చట్టంనుండి బండ్లపన్ను విధింపు తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు.

నాగంపల్లె

నెల్లూరుజిల్లా పాడిలి తాలూకా నాగంపల్లె బోర్డు ఎలిమెంటరీ స్కూలును హయ్యరు ఎలిమెంటరీ స్కూలుగా మార్చాలనికోరే మహజరుపై పేరారెడ్డిపల్లె, పింజర్ల వృత్తిపాడు, గాజులపల్లె, నాగంపల్లె, చిమనగుడం గ్రామాలనుండి 262 మంది సంతకాలు చేసి పై అధికారులకు పంపించారు. ఈ గ్రామాలకు 20 మైళ్ళదూరం లోపలఎక్కడా హయ్యరు ఎలిమెంటరీ స్కూలులేదు.

రామసముద్రం

పరకాల కమ్యూనిస్టు కమిటీ సభ్యులు శ్రీ లక్ష్మీపరమయ్యగారు పాల్టిక్ జీవితవిశేషాలను గురించి నేడు జరిగినసభలో విపులంగాఉపన్యసించారు.

రైల్వేపద్దులకు ప్రజాసభ ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 9

ప్రజాసభ నేడు రైల్వే పద్దులపై చర్చను ముగించి అభిప్రాయసేకరణ బిల్లుకు 6:6 ఓట్ల 70 లక్షల ఖర్చును ఆమోదించింది.

1954-55 జనరల్ బడ్జెట్‌పై పార్లమెంటు విషయంగా చర్చ జరిపేలోపున సరిగాలేకా వ్యవహారాల నిమిత్తం 262 కోట్ల 80 లక్షల ఖర్చుకూడా నేడు ప్రజాసభ అంగీకరించింది.

రైల్వే పద్దులపై ప్రతిపక్షం తరఫున శ్రీ బి. యస్. మూర్తి పేరుతోవున్న కోతతీర్మానంపై వోటింగ్ తీసుకోనగా 168 47 వీగిపోయింది.

చర్చకు రైల్వేమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి సమాధానం చెపుతూ ఆంధ్రలో రైల్వేమార్గాలకు అభివృద్ధిచేసే విషయాన్ని తాము పరిశీలించగలమన్నారు.

పాక్-అమెరికా సంధివల్ల యుద్ధప్రమాదం

ఎక్కువైందని ఆఫ్ఘన్ ప్రతినిధి ప్రకటన

తబ్రుతపర్, మార్చి 9

పాకిస్తాన్‌కు అమెరికన్ మిలిటరీ సహాయం ఆసియాలో యుద్ధప్రమాదం తెచ్చిపెడుతుందని అందుచేత ఆసియా దేశాలన్నీ ఆ సంధిని ఎదిరించాలని ఆఫ్ఘన్ సాంస్కృతిక ప్రతినిధివర్గ నాయకుడు డాక్టర్ అలిఅహ్మద్‌ఖాన్ పోలాండ్ రేడియోద్వారా పత్రికలవారితో మాట్లాడుతూ పేర్కొన్నారు.

కాబూల్‌కు వెళ్ళేముందు ఆయన విలేకరులతో ప్రసంగించారు. అన్ని పొరుగు దేశాలతోనూ స్నేహపూర్వక సంబంధాలు కలిగివుండటమే తమదేశ విధానమన్నారు. ఆయా దేశాలమధ్య సుహృద్భావ రాయబారాలు అవసరమన్నారు.

దామోదరలోయ కార్మికుల సమ్మె

బర్ద్వాన్, మార్చి 9

దామోదరలోయ కార్పొరేషన్‌కు చెందిన దుర్గాపూర్ కాలువప్రాజెక్టుపై 4 వేలమంది కార్మికులు అధికారులతో జరుగుతూ నేటినుంచి సమ్మె ప్రారంభించారు. అధికారులు ఆ ప్రాంతమంతటా 144 వ సెక్షన్ అమలుపరిచారు.

నేటి ఉదయం ఈ సందర్భంలో 12 మంది కార్మికులను అరెస్టు చేశారు.

సైనికశాసన వాతావరణంలో బ్రూనై ఎన్నికలు

టెహరాన్, మార్చి 9

ఇరాన్‌లో కొత్త పార్లమెంటుకు ఎన్నికలు నేడుప్రారంభమయాయి. ఈ పక్షన టెహరాన్‌లో కొన్నిప్రాంతాలలో పోలింగ్ జరిగింది. టెహరాన్‌లోనూ, దాని చుట్టుపక్కల ప్రాంతాలలోనూ మరి మూడు రోజులు పోలింగు జరుగుతుంది. ఎన్నికల సందర్భంలో కూడా సైనిక శాసనాన్ని సడలించలేదు. పోలింగు జరిగేటప్పుడు మాత్రం కొద్ది సేపు ఆ శాసనాన్ని సడలిస్తారట టెహరాన్‌లో పూర్తి అయిన తరవాత ఇతర ప్రాంతాల్లో పోలింగు జరుగుతుంది.

ముసాడెక్ ప్రభుత్వంలో విదేశాంగ మంత్రిగా వుండి, ఇప్పుడు రహస్యంగా ఉంటున్న డాక్టరు ఫతేమీ కూడా ఈ ఎన్నికలలో ఒక అభ్యర్థి. జాహెదీ ప్రభుత్వం అరెస్టు చేసిన, లేదా రహస్య జీవితానికు తరిమిన అనేక టూడేపార్టీ నాయకులూ, మాజీ పార్లమెంటు సభ్యులూ కూడా అభ్యర్థులుగా నిలబడ్డారు.

వివాదాలకు కారణాలు తొలగిపోయాయి"

కర్నల్ నాజర్ వివరణ

కైరో, మార్చి 10

ఈజిప్టు ఉపప్రధాని కర్నల్ కమాల్ నాజర్ వైస్రాయ్ నులహాపై అయిదు రోజులు సెలవుమీద వెళ్ళాడు. ఈజిప్టుక్షేమాన్ని ఆశించే శాంతిగల వెనకటి వివాదాలను వదులుకున్నామనీ, ఇప్పుడు వివాదాలుకారణాలన్నీ తొలగిపోయాయనీ అన్నాడు. దేశంలో రాజ్యాంగ పరిపాలనను సెలవిల్చి సామ్రాజ్యవాద శక్తులనూ, అభివృద్ధి నిరోధకశక్తులనూ, నిర్మూలించేందుకు మునుపటికన్నా ఎక్కువ బలం చేకూరిందని అతను సైనికోద్యోగుల సమావేశంలో తెలిపాడు. ఆసమావేశంలో నజీబ్‌కూడా అదేధోరణిలో ప్రసంగించాడు. వీరిద్దరి ప్రసంగాలను ఈజిప్టు రేడియోలన్నీ ప్రసారించాయి.

చైనాలో ప్రభుత్వ కార్యాలయాల ఖర్చు తగ్గింపు

హాంకాంగు, మార్చి 9

ప్రభుత్వ కార్యాలయాల్లోని అదనపు ఉద్యోగులను ఆ స్థానాల్లోంచి తొలగించి పరిశ్రమలలోనూ, తపాలీయ కేంద్రాలలోనూ వినియోగించేందుకు చైనా ప్రభుత్వం నిశ్చయించి దరఖాస్తులు కోరింది.

ఈ విధంగా ప్రభుత్వ యంత్రాంగానికయ్యే ఖర్చును తగ్గించి, తద్వారా మిగిలే ధనాన్ని దేశపునర్నిర్మాణ కార్యకలాపాలకు వినియోగించ నిశ్చయించారన్నది.

ప్రజారాజ్యాలతో వర్తకాభివృద్ధికి బ్రిటన్ తహతహ

లండన్, మార్చి 9

సోవియట్, తూర్పు యూరప్, చైనా దేశాలకు పశ్చిమ యూరప్ దేశాలు ఎగుమతిచేసే వస్తువులపై అమెరికా ఇటీవలకు విధించిన నిషేధాలను సడలించాలని బ్రిటిషు ప్రభుత్వం పట్టుబడుతున్నట్లు తెలుస్తూంది.

ఈ విషయమై బ్రిటన్ ఖచ్చితమైన ప్రతిపాదనలను తయారుచేసిందనీ, అమెరికా ప్రభుత్వంతో కొంత ప్రాథమిక సంప్రతింపులు సాగిన తరువాత, ఈ ఎగుమతులపై కంట్రోళ్ళకు సంబంధించిన జేశాలు ముందు వాటిని పెడుతుందనీ అభిజ్ఞవర్గాలవల తెలుస్తూంది.

రూ. 25 బహుమానం గిత్త పోయింది

గుర్తులు: 5, 6 అంగుళాల ఎత్తుగిత్త, 3 దూడ్కులు కలది, బొడ్డు బారు, తెలుపు. 3 వారాలు ఎరు. పైగుర్తులు గల గిత్త మార్చి 7 వ తేదీ ఆదివారం రాత్రి ఎవరో తోలుకుపోయారు. దాని అమ్మకీ క్రింది అడ్రసుకు తెలియజేసినవారికి రు. 25 లు బహుమతి యివ్వబడును.

కృష్ణమూట అప్పయ్య,
కుంటముక్కల, మైలవరం (పోస్టు)

మందార్కి
హైరాయిల్
మంచి మందారంగల
తీపిటపుకలు
ఎ.ఆర్.యమ్.మాండ్రస్ కాకినాడ

సమధికోత్సాహంతో రైతుయాత్రకు సన్నాహాలు

మార్చి 20 నాటికి వేలసంఖ్యలో కర్నూలు చేరుకుంటారని శ్రీ వై. వి. కృష్ణారావు వెల్లడి

విజయవాడ, మార్చి 10

ఆంధ్ర రైతు, వ్యవసాయ కూలీల కోర్కెలను ఆంధ్ర ప్రభుత్వానికి నివేదించేందుకై కర్నూలు బయలు దేరుతున్న రైతుయాత్రను జయప్రదం చేసేందుకు ప్రతిచోటా రైతులు అత్యుత్సాహంతో ముందు కొస్తున్నారని ఆంధ్రరాష్ట్ర రైతు సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావుగారు నేడొక ఇంటర్వ్యూలో తెలియజేశారు.

శ్రీ కృష్ణారావుగారు రైతుయాత్రా సందర్భంలో అనంతపురం, చిత్తూరు, కడప, కర్నూలు జిల్లాలలో ఒకపక్షం రోజులపాటు పర్యటించి నేడు విజయవాడకు తిరిగి వచ్చారు.

తాము పర్యటించిన జిల్లాలలో రైతులందరూ కాలిడకను తిరుగుతూ, గ్రామగ్రామాన రైతుయాత్ర ముఖ్యోద్దేశాలనుగూర్చి విస్తృతంగా ప్రచారంచేస్తున్నారనీ, ప్రతిచోట యాత్రను గూర్చి తెలియజేసే నవలీపోస్టర్లు అంటించబడ్డాయనీ, రైతులు, వ్యవసాయకూలీలు యాత్రపట్ల అత్యుత్సాహాన్ని ప్రకటిస్తున్నారనీ శ్రీ కృష్ణారావుగారు చెప్పారు. శ్రీ కృష్ణారావుగారు తరువాత ఇలా చెప్పారు:

"రైతు యాత్రాదళం మార్చి 20 వ తేదీ ఉదయం కర్నూలుకు చేరుకుంటుంది. ఆంధ్ర రైతు, కూలీల కోర్కెలను గూర్చి ఆంధ్ర ముఖ్యమంత్రికీ, ఉపముఖ్యమంత్రికి, రెవిన్యూ మంత్రికి విజ్ఞాపనపత్రాలు సమర్పించబడతాయి. యాత్రతో పాల్గొనే రైతులు, కూలీలు బక్కచిక్కిన, బర్రెపైన, రైళ్ళపైన, లారీలపైన, అన్ని ప్రాంతాలనుండి 20 వ తేదీ ఉదయానికి వేల సంఖ్యలో కర్నూలు చేరుతుంటారు. కాబట్టి అధికారుల ద్వారా శాసనసభాధ్యక్షులకు కూడ విజ్ఞాపనలందజేయబడుతుంది."

యాత్రయొక్క ముఖ్యోద్దేశాలను వివరించమని కోరగా వై. వి. కృష్ణారావుగారిలా చెప్పారు: "ఆంధ్రదేశంలోని రైతులు, కూలీల సౌకర్యాలు తక్షణ ప్రధాన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి, వాటి పరిష్కార మార్గాలను అమలులో పెట్టేటట్టు చేయడమే ఈ యాత్ర ఉద్దేశ్యం. బంజరుభూములను ప్రభుత్వం తక్షణమే వ్యవసాయ కూలీలకు పంచాలి. తాంసారీ రైతులు, కౌలుదారుల రక్షణ కొరకు ప్రభుత్వం వెంటనే శాసనాలు తీరాలి. కాసారాలు అమలులోకి వచ్చే లోపల కౌలుదార్ల, తాంసారైతులు తొలగింపును నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తరువులు జారీచేయాలి. బదనిషేధాన్ని రద్దుచేయాలి. ప్రభుత్వం తలపెట్టిన కొత్తపన్నులను విధించకూడదు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు, ముఖ్యంగా రాయలసీమ, గుంటూరు, నెల్లూరు జిల్లాలలోని మెట్ట తాలూకాల్లోని రైతులు దెబ్బతిన్న అప్పులపై ప్రభుత్వ రాయితీలు మారుటోటియం ప్రకటించాలి. భూమిలేని కూలీలకు పనులు చూపించాలి. కనీస వేతనాలు చట్టాన్ని అమలు జరపాలి. ప్రాజెక్టులను నిర్మించాలి."

పాకిస్తాన్ కరాచీ పోర్టు

ఆధునికీకరణ

కరాచీ, మార్చి 9

పాకిస్తాన్ ప్రధాన రేవుపట్టణమైన కరాచీ పోర్టు ఆధునికీకరణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులకు అమెరికా ఆర్థికసహాయం అందుతుంది. ఈ పనులు పూర్తి అయితే కరాచీ పోర్టు ఆధునికమైన పోర్టుగా తయారవుతుంది. ఈ పనులు పూర్తి అయితే కరాచీ పోర్టు ఆధునికమైన పోర్టుగా తయారవుతుంది. ఈ పనులు పూర్తి అయితే కరాచీ పోర్టు ఆధునికమైన పోర్టుగా తయారవుతుంది.

నూగూరు తాలూకా మన్యప్రాంతంలో రథప్రదర్శనం

కోయదొరల ఉత్సాహం

నూగూరు, మార్చి 8

ఏజన్సీ ప్రాంతంలో భద్రాచలానికి 60 మైళ్ళదూరాన ఎక్కడో మారుమూలన వున్న నూగూరు తాలూకా వెంకటాపురం గ్రామంలో నిన్న మన రథప్రదర్శన జరిగింది.

ఈ ప్రాంతం అన్ని విధాలా ఎంతో వెనుకబడి వుంది. అయినప్పటికి పానిశాంతిభద్రతల ప్రాశస్త్యంతో తరగర గ్రామాలనుండి అనేకమంది చెంచు నాయకులూ, కోయదొరలు ఉత్సాహంతో తమ తమ సమస్యలను తోలుకుని వచ్చి ప్రదర్శనలోపాల్గొన్నారు.

మొదటిరథం ఎడ్ల జతలు 40, రెండోరథం 140, గుత్తులు 50 ప్రదర్శనకు వచ్చాయి. ఇవిగాక పాడి ఆవులు, గేదెలు, కోళ్లు కూడా ప్రదర్శించబడినాయి.

ఉత్తమ సమస్యలుగా ఎన్నికైన వాటికి సుమారు వెయ్యి రూపాయలు విలువగల బహుమతులు కలెక్టరు పంచిపెట్టడం జరిగింది.

ఈప్రాంతంలో వెటర్నరీడాక్టరుగా వుంటున్న శ్రీ ఎ. కుమారేశరెడ్డిగారి ప్రోత్సాహంతో యీ ప్రదర్శనం యేర్పాటు చేయబడింది.

రేడియో

మార్చి 13 శుక్రవారం

విజయవాడ (357.1 మీటర్లలో)

ఉదయము: 6.55 స్వాగతము; 7-0 (తె. వా); 7.15 మద్రాసు వలె; 8-0 (ఆం. వా); మధ్యాహ్నము: 1-0 మద్రాసు వలె; 1-30 గీతమంజరి; 1.40 (కాం. వా); 1.50 (తె. వా); 4 0 తనివారాణి; సాయంత్రం: 5-30 నూరల సత్యనారాయణ; 6-0 ఉదయ కళలపరి; 6-15 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 కల్పలత; 9-0 (ఆం. వా); 9-30 సినిమా ప్రోగ్రామ్; 11.0 గమా పి.

మద్రాసు (బి) (270.3 మీటర్లలో)

ఉదయము: 6-55 స్వాగతము; 7-0; (తె. వా); 7-15 వాతావరణ సూచన, ఉదయగానము; 7-30 బాలానందం; 9 0 (ఆం. వా); మధ్యాహ్నం: 1-30 (ఆం వా); 1.40 గీతమాలిక; 1.50 (తె. వా); 2-0 వీణ; 4.30 సాంఘిక సంగీతము; సాయంత్రం: 6.30 గ్రామస్థుల కార్యక్రమము; 7-0 (తె. వా);

టెండరు నోటీసు

16 వీధి లైట్లు, 18 పెట్రోమాక్సు లైట్లు సప్లయి చేయుటకు టెండర్లు పంపబడినవి. కోరదగినది. వీనిని సీలువేయబడిన కవరులలో పంపవలెను. పెట్రోమాక్సు లైట్లు సోలెక్సు 400 కాండిల్ సరుగా వుండవలెను. టెండర్లు తే 15 3.54 తేదీ 3 గంటల వరకు గ్రామ ఆఫీసువందు తీసుకొనబడును. తే 15-3-54 తేదీ 4 గంటలకు పంచాయితీ మీటింగులో తెరవబడును. సిగరముంబు ఈ క్రింది వారికి వ్రాతపూర్వకముగా

కొమ్మినేని వెంకటేశ్వరరావు
అధ్యక్షులు, పంచాయితీ ఆఫీసు
పెంటపాడు, దాసర్లతాలూకా
తే 6-8-54

రు. 25 బహుమానం

గిత్త పోయింది

గుర్తులు: 5, 6 అంగుళాల ఎత్తుగిత్త, 3 దూడ్కులు కలది, బొడ్డు బారు, తెలుపు. 3 వారాలు ఎరు. పైగుర్తులు గల గిత్త మార్చి 7 వ తేదీ ఆదివారం రాత్రి ఎవరో తోలుకుపోయారు. దాని అమ్మకీ క్రింది అడ్రసుకు తెలియజేసినవారికి రు. 25 లు బహుమతి యివ్వబడును.

కృష్ణమూట అప్పయ్య,
కుంటముక్కల, మైలవరం (పోస్టు)

దుర్గావిలాస

స్వామి సీతారాం ప్రాయోపవేశం

సికింద్రాబాద్, మార్చి 10

తన విద్యుత్ మేధ విధానాన్ని రద్దు చేయరాదని ఇప్పటికి 5 రోజులుగా ప్రాయోపవేశం చేస్తున్న స్వామి సీతారాం బలవు 5 పౌన్లు తగ్గినట్లు తెలుస్తోంది. ఆయనకు జ్వరం ఎన్నడూ లేని ఎక్కిళ్ళుకూడా ఇప్పుడు ప్రారంభమైనాయి. ముఖనీళ్ళు త్రాగినా అస్వస్థతమైపోతోంది.

12—3—54

శ్రీ విజయ టాకీస్

పెళ్లికూతురు

రెండు ఆటలు

శ్రీ లక్ష్మి టాకీస్

నిరుపేదలు

జాగేశ్వరరావు, జమున, బాలసరస్వతి

2వ వారం 3 ఆటలు

శ్రీ ఈశ్వర మహాల్

నాగుల చవితి

తెలుగులో కథ చెప్పబడును

రెండు ఆటలు

శేష్ మహాల్

గుల్‌సనోబార్

మమ్మీకపూర్, శ్యామ, ఆగా

మూడు ఆటలు

శ్రీవేంకటేశ్వర థియేటర్

చంద్రహారం

శ్రీరంజని, రామారావు, రంగారావు

10 వ వారం రెండు ఆటలు

శ్రీ సీతారామాంజనేయ

ANTIES

తమాషా వింతలు

లారెల్ & హార్డీ

మూడు ఆటలు

శ్రీ మారుతి సినిమా

డా॥ శాంతారాంగారి సురంగ్

కళకళ, ఉల్లాస్

ప్రతిరోజు 3 ఆటలు

గుంటూరు సినిమాలు

ప్రభాకర్ టాకీస్

అండమాన్ ఖైదీ

(అరవ) రెండు ఆటలు

కృష్ణ టాకీస్

నిరుపేదలు

నాగేశ్వరరావు, కుటుంబరావు,

2 వ వారం మూడు ఆటలు

శ్రీలక్ష్మి పిక్చర్ ప్యాలస్

దోస్తు

ఓంప్రకాశ్, ఉషాకిరణ్,

మూడు ఆటలు

★ నేడే చూడండి



గుంటూరు- శ్రీ లక్ష్మి

రాజమండ్రి- శ్యామల

గుడివాడ - గౌరీశంకర్

కుల్‌దీప్ వారి

దోస్తు

(హిందీ)

ఓంప్రకాశ్, ఉషాకిరణ్, సురేష్, మొదలగువారు నటించిన

చక్కని హాస్య చిత్రం

సాంఘిక సేవ పేరున లక్షల ధనం దుబారా

హైదరాబాద్ శాసనసభలో ప్రభుత్వ విధానంపై తీవ్ర విమర్శలు

[విశాలాంధ్ర విలేఖరి]

హైదరాబాద్, మార్చి 10

హైదరాబాద్ ప్రభుత్వం సాంఘికసేవ పేరుతో లక్షల రూపాయలు దూబరా చేస్తోందని సోషలిస్టు సభ్యుడు శ్రీ జి. శ్రీరాములుగారు అసెంబ్లీలో నేడు బడ్జెటుపై మాట్లాడుతూ ప్రభుత్వ విధానాన్ని విమర్శించారు.

నేడు హైదరాబాద్ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల అనంతరం శ్రీ జి. శ్రీరాములుగారు (సోషలిస్టు) బడ్జెటుపై విమర్శనం ప్రారంభించారు.

"రెండు మూడేళ్ళనుంచి ప్రభుత్వపు రెవెన్యూలో ప్రతి ఏటా ఒక కోటికైగా తక్కువ కలుపుతూంది. పోలీసువ్యయ అనంతరం సక్రమంగా సాగిన రెవెన్యూ కలుగుతున్నాయి? రెడ్డోలేపున ఖర్చులు పెరుగుతున్నాయి. దీని నెంత కాలం భరించడం? సాంఘిక సేవశాఖ పేరున కొన్ని లక్షలు ఖర్చు చేస్తున్నారు. లంచగొండితనం నివారణ పేరుతో లక్షలు తగిలేస్తున్నారు. సమాజ సేవకోసం ఉపకారంగా చేయవలసిన పనులకు జీతాలూ అవీ ఇవ్వకూడదు."

సి. హెచ్. వెంకట్రామారావు

శ్రీ సి. హెచ్. వెంకటరామారావు గారు మాట్లాడుతూ ఇలా అన్నారు:

"బొంబాయి రాష్ట్రం ఆరోగ్య ఖర్చులకై 1.26 వంతులు, మైసూరు 1.61 వంతులు ఖర్చుచేస్తూంటే మన ప్రభుత్వం సోషల్ సర్వీసు పేరుతో బట్టలూ, పాతలూ పంచడానికి ఖర్చు చేస్తూంది.

"1945 - 46 లో కన్న మన హాస్పిటళ్ళలో ఇప్పుడు చేయించుకుంటే ఎక్స్‌పేషెంట్లు, మూడు వేల మంది ఇన్‌పేషెంట్లు ఎక్కువయ్యారు. తొమ్మిదేళ్ళలో మన అభివృద్ధి యింది. ఇల్లా మన అభివృద్ధి ఎన్నేళ్ళకి?"

శ్రీమతి ఆశాదేవి

శ్రీమతి ఆశాదేవి వాగ్మాత్రే (కాంగ్రెసు) మహారాష్ట్రంలో తమ పుస్తకజ్ఞానం సాగించారు. ప్రాథమిక విద్యకు వాగ్దానం చేసినప్పటికీ ఖర్చుచేయడంలేదు అని విమర్శించారు.

ఎల్. కె. శ్రీవాస్

రాయచూరు సభ్యులు శ్రీ ఎల్. కె. శ్రీవాస్ (కాంగ్రెసు) ఉపన్యసిస్తూ, ప్రతిపక్ష సభ్యుల తీరులో వైద్య సౌకర్యాలు పెరగలేదనడం విచారకరం అని అన్నారు. స్కూలు బిల్డింగులు పెరగుతున్నాయనీ, వాటి ఖర్చులో మూడోవంతు ప్రజలు ఇస్తున్నారని చెప్పి ప్రభుత్వానికి ప్రజాసహకారం వుందనడానికిది ఉదాహరణ అన్నారు.

అఖ్తర్ హుస్సేన్

నిన్న విరామానంతరం ఫ్రంటీ సభ్యుడు శ్రీ అఖ్తర్ హుసేన్ బడ్జెటుపై సాధారణ చర్చలో ఇలా ఉపన్యసించారు.

"ఇక్కడి సభ్యులు పెళ్ళిపోయినా వాళ్ళపద్దతులు, పీడన, మనకు మిగిలే వుంది. ప్రజలకష్టాలు పెరగుతున్నాయి. ఆదాయాలు తరుగుతున్నాయి. ఇప్పటికీ ఏటా 100 కోట్ల రూపాయల విదేశాలకు పోతూనేవున్నాయి. కాంగ్రెసువారు తమ ప్రజాప్రతినిధులు అని చెప్పుకొన్నా పేదవాళ్ళను అణచివేసి ప్రజలకు తోడ్పడనంతవరకు, వారికి క్షేమం వుండదు. ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రభుత్వానికే ప్రమాదం."

తర్వాత డావీడ్ హలన్సేకర్ (కాంగ్రెసు), జె. ఆనందరావు మొదలయిన వారు మాట్లాడారు.

ప్రకాశంగారి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

చగా "ఓ తప్పకుండా" అని శ్రీ ప్రకాశంగారు జవాబిచ్చారు.

శాసనసభలోగల అన్ని పక్షాల వారూ కలిసి విశాలాంధ్ర నిర్మాణం విషయంలో ఒక సంయుక్త నిర్ణయాన్ని ఉన్నతాధికార సంఘంవారికి సమర్పిస్తే బాగుంటుందికదా అని ఒక సభ్యుడు సూచించగా ప్రకాశం పంతులుగారు అందుకు ఒప్పుకోవలసిన పనులకు జీతాలూ అవీ ఇవ్వకూడదు."

సి. హెచ్. వెంకట్రామారావు

శ్రీ సి. హెచ్. వెంకటరామారావు గారు మాట్లాడుతూ ఇలా అన్నారు:

"బొంబాయి రాష్ట్రం ఆరోగ్య ఖర్చులకై 1.26 వంతులు, మైసూరు 1.61 వంతులు ఖర్చుచేస్తూంటే మన ప్రభుత్వం సోషల్ సర్వీసు పేరుతో బట్టలూ, పాతలూ పంచడానికి ఖర్చు చేస్తూంది.

"1945 - 46 లో కన్న మన హాస్పిటళ్ళలో ఇప్పుడు చేయించుకుంటే ఎక్స్‌పేషెంట్లు, మూడు వేల మంది ఇన్‌పేషెంట్లు ఎక్కువయ్యారు. తొమ్మిదేళ్ళలో మన అభివృద్ధి యింది. ఇల్లా మన అభివృద్ధి ఎన్నేళ్ళకి?"

శ్రీమతి ఆశాదేవి

శ్రీమతి ఆశాదేవి వాగ్మాత్రే (కాంగ్రెసు) మహారాష్ట్రంలో తమ పుస్తకజ్ఞానం సాగించారు. ప్రాథమిక విద్యకు వాగ్దానం చేసినప్పటికీ ఖర్చుచేయడంలేదు అని విమర్శించారు.

ఎల్. కె. శ్రీవాస్

రాయచూరు సభ్యులు శ్రీ ఎల్. కె. శ్రీవాస్ (కాంగ్రెసు) ఉపన్యసిస్తూ, ప్రతిపక్ష సభ్యుల తీరులో వైద్య సౌకర్యాలు పెరగలేదనడం విచారకరం అని అన్నారు. స్కూలు బిల్డింగులు పెరగుతున్నాయనీ, వాటి ఖర్చులో మూడోవంతు ప్రజలు ఇస్తున్నారని చెప్పి ప్రభుత్వానికి ప్రజాసహకారం వుందనడానికిది ఉదాహరణ అన్నారు.

అఖ్తర్ హుస్సేన్

నిన్న విరామానంతరం ఫ్రంటీ సభ్యుడు శ్రీ అఖ్తర్ హుసేన్ బడ్జెటుపై సాధారణ చర్చలో ఇలా ఉపన్యసించారు.

"ఇక్కడి సభ్యులు పెళ్ళిపోయినా వాళ్ళపద్దతులు, పీడన, మనకు మిగిలే వుంది. ప్రజలకష్టాలు పెరగుతున్నాయి. ఆదాయాలు తరుగుతున్నాయి. ఇప్పటికీ ఏటా 100 కోట్ల రూపాయల విదేశాలకు పోతూనేవున్నాయి. కాంగ్రెసువారు తమ ప్రజాప్రతినిధులు అని చెప్పుకొన్నా పేదవాళ్ళను అణచివేసి ప్రజలకు తోడ్పడనంతవరకు, వారికి క్షేమం వుండదు. ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రభుత్వానికే ప్రమాదం."

తర్వాత డావీడ్ హలన్సేకర్ (కాంగ్రెసు), జె. ఆనందరావు మొదలయిన వారు మాట్లాడారు.

ఆంధ్ర బడ్జెటుపై విమర్శ

(రెండవ పేజీ తరువాయి)

కర్చుపెట్టాలనీ, రాయలసీమలో ఒప్పందార్లను అభివృద్ధి పరచాలనీ సూచించారు.

శ్రీ నండ్ర రామలింగయ్యగారు (కమ్యూనిస్టు) ప్రసంగిస్తూ బడ్జెటును తీవ్రంగా విమర్శించారు.

హరిజనుల ఇళ్ల స్థలాలకు డబ్బు ఎక్కువ కేటాయించలేదు. కాని కమ్మూలు మరబు పర్తకులకు ఇళ్ళ స్థలం ప్రభుత్వం లక్షల రూపాయలు లిచ్చిందని అన్నారు.

చేనేత సమస్య

చేనేతవారి పరిస్థితిని చక్కబెయడానికి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం సరియైనది కాదనీ, ప్రజల కొనుగోలుశక్తిని పెంచితే అసమస్య పరిష్కారం కాదు అన్నారు.

చేనేత సహకార సంఘాలవారిపద్ద మాత్రమేకాకుండా మిగతా చేనేతవారి పద్దనుంచికూడా బట్టకొనాలనీ, చేనేత వారినందరినీ సహకార సంఘాలలో సంఘటిత పరచాలని ఆయన సూచించారు.

పోలీసుశాఖకు, ఆలశాఖపై జరుగుతున్న దుర్వ్యయాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు.

శ్రీ యం. వి. సుబ్బారెడ్డిగారు (ప్రజాసోషలిస్టుపార్టీ) మాట్లాడుతూ కర్నూలుజిల్లా నంస్థానాన్ని లీనంచేసుకొన్నప్పుడు ఖజానాలో నిల్వవున్న 14 లక్షలను కూడా స్వాధీనపరచుకొన్నారని, కాగా నవాబుప్రభుత్వం ప్రారంభించిన పద్దనాలకల్లి, పాడెట్టుకు ఈ ప్రభుత్వం ఉపేక్షించడం మూలాన అక్కడి ప్రజలు నవాబు పాలనే బాగుంది. అని అంటున్నారనిఅన్నారు.

రాయలసీమలో పారిశ్రామికాభివృద్ధి పూనుకోవాలనీ, కొత్తపన్నులను వేయరాదని ఆయన సూచించారు.

శ్రీ శివశంకరరెడ్డిగారు (కాంగ్రెసు) బడ్జెటును సమర్థిస్తూ ప్రసంగించారు. ప్రభుత్వకార్య కలాపాల్లో అనవసర జాప్యం అనేదాన్ని నిరసించారు.

హిందూపురానికి మైసూరు విద్యుచ్ఛక్తి ఇవ్వడానికి ఆమోదించినప్పటికీ అదంతవరకూ అమలుజరగక పోవడం సిగ్గుచేటు అన్నారు.

శ్రీ వెంటుపాయుడుగారు (కాంగ్రెసు) ప్రసంగిస్తూ ఏజన్సీ ప్రాంత ప్రజలకడగండ్లను వివరించారు. మన్యం ప్రజలకు తినితిండిలేదనీ, చదువుసాములు అసలేలేవనీ వారి అభివృద్ధికి ప్రభుత్వం పూనుకోవాలని కోరారు.

శ్రీ డి. రామబ్రహ్మంగారు (కాంగ్రెసు) ప్రసంగిస్తూ బడ్జెటును సమర్థించారు.

ఆలోచన - పరిశీలన !

శ్రీ పాలా వెంకటరావుగారు (కమ్యూనిస్టు) మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో లోటు వుండదనీ, అది స్వయం పోషకంగా వుటుందనీ ఉమ్మడి మద్రాసు శాసనసభలో విశ్వనాథంగారన్న మాటలను పేర్కొన్నారు.

జమీందార్లకు కొన్ని లక్షలరూపాయలు నష్టపరిహారంగా యివ్వడాన్ని ఆయన నిరసించారు.

ప్రభుత్వం ఎతనేపూ "ఆలోచించడం - పరిశీలించడం" తప్ప క్రియాశూన్యం అని ఆయన విమర్శించారు.

హరిజనులకు ఇండ్లస్థలాలు మంజూరు చేయాలనీ, ఏలేరు, కోరంగి ప్రాజెక్టుల నిర్మాణానికి పూనుకోవాలని కోరారు.

శ్రీ శాంతప్ప (కాం) మాట్లాడుతూ బడ్జెటు అంటే ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి ఎక్కువ ఖర్చు చేస్తూందని అర్థం. అదనగానే ప్రతిపక్షసభ్యులంతా వకవక నవ్వారు.

చేనేతవారికి ప్రభుత్వమే నూలు సరఫరాచేసి, వారు తయారుచేసినగుడ్డ వంతకూ కొనాలని ఆయన సూచించారు.

బడ్జెటు సమావేశాల్లో ఎవరెన్ని సలహాలిచ్చినా అవన్నీ బుట్టదాఖలు అవుతున్నాయని, మంత్రులు ఇక ముందైనా అలా జరగకుండా జాగ్రత్త వహించాలని కోరారు.

శ్రీ కారటాటి కట్టాభిరామయ్య (కమ్యూనిస్టు) మాట్లాడుతూ ఈ బడ్జెటులో సూచించిన కర్చులు ప్రజలకు అందడంలేదని వాటిని ముఖ్య దళారీలు కాజేస్తున్నారని అన్నారు.

మంత్రులు మంచి పనులు చేస్తే ప్రజోపయోగకర కార్యాలుచేస్తే ప్రతిపక్షంవారు తప్పకుండా సహకరిస్తారని ఆయన అన్నారు.

శ్రీ సిద్దన్నగౌడుగారు మాట్లాడుతూ కొత్తపన్నులను తీవ్రంగా నిరసించారు. దీనివల్ల దేశంలో అశాంతి వృద్ధి పెచ్చుపెరగగలదని మంత్రులను హెచ్చరించారు.

తమ ప్రాంతంలో అతివృష్టి అనావృష్టి మూలంగా పంటలు పాడైనా పంటలు బాగా పండాయని అధికారులు రాసినట్లు ఆయన పేర్కొన్నారు. అందుకని ప్రభుత్వం యంత్రంలో సంస్కరణలు చేయకపోతే అసంతృప్తికి ప్రమాదకరంగా పరిణమిస్తుందన్నారు.

మదనపల్లి ప్రాంతంలో ప్రజలు మైసూరులో చేరతలచుకొన్నారని, అందుకని ఆ ప్రాంతంలో జనాభా లెక్కలు తీయించాలనీ అన్నారు.

శ్రీ బొజ్జా అప్పలస్వామిగారు మాట్లాడుతూ హరిజనులకు కనీసం 75 లక్షలంటూనా కేటాయించవలసిందన్నారు.

హరిజనులకు నివాసస్థలాలు, తదితర సౌకర్యాల విషయంలో జాప్యం అవుతోంది.

గోపాలరెడ్డిగారు హరిజనుల క్షేమాన్ని నిందించుకున్నారు. కాని 189 తహసీల్ దారులలో ఒక్కడుకూడా హరిజనుడులేడు. దీనికేమనాలి? అంతవరకు హరిజనులకు న్యాయం కలుగజేయనిక, ఎప్పుడోఒకప్పుడు అన్ని కర్వతం బద్దలౌతుంది.

ఇక అనుబంధం కాలూకాకు ఈ బడ్జెటులో ఏమీ కేటాయించలేదు. ఇది అన్యాయం.

ప్రొహిబిషన్ రద్దుచేసి, అడబ్బు మాలకల్లోనూ ఖర్చుపెట్టండి. అప్పుడు మాలకల్లని బ్రాహ్మణవిధి చేస్తాడు."

అనంతరం సభ రేపటికి వాయిదా పడింది.

ప్రెస్‌చట్టం పొడగింపుకు ప్రజాసభలో ప్రతిపాదన

ప్రతిపక్ష సభ్యులతోపాటు కొంతమంది కాంగ్రెసు సభ్యుల తీవ్ర ప్రతిఘటన

ప్రొఫెసర్ ముఖర్జీని సభనుండి వెళ్లిపొమ్మన్న స్పీకర్

రూలింగ్‌కు నిరసనగా కమ్యూనిస్టు సభ్యులవాకౌట్

న్యూఢిల్లీ, మార్చి 10

పత్రికలలో అభ్యంతర కరమైన విషయాలకు సంబంధించిన ప్రెస్ చట్టం జీవితకాలాన్ని పొడిగించుతూ దేశవ్యవహారాల మంత్రి డాక్టర్ కట్జూ నేడు ప్రజాసభలో బిల్లు ప్రవేశపెట్టగా ప్రతిపక్ష సభ్యుల నుండేగాక ఆయన స్వంత పార్టీకిచెందిన సభ్యులనుండికూడా వచ్చిన తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కొనవలసి వచ్చింది.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఆర్. వెంకట్రామన్ బిల్లును బలపరచుతూ తన వాదనలకు అనుకూలంగా విశ్వరాజ్యసమితికి చెందిన ఒక సంస్థ విడుదలచేసిన అభిప్రాయాలను ఉదహరించగా మరొక కాంగ్రెసు సభ్యుడైన శ్రీ జోకిమ్ ఆల్వాలేదు "ఇలాంటి నీతిబోధనలవలన ఎలాంటి ప్రయోజనం లేదనీ, పత్రికారాజ్యాల పత్రికలనుండి మనం నేర్చుకోవలసిందేమీ లేదని" ఎత్తిపొడిచేటప్పటికి కాంగ్రెసుసభ్యులు నిర్ఘాంతపోయారు.

శ్రీ యస్. సి. చటర్జీ మాట్లాడుతూ ఈ బిల్లు పత్రికలవారిని "నేరస్తుల జాతిగా" పరిగణించుతున్నదని వ్యాఖ్యానించారు.

కమ్యూనిస్టు సభ్యుల డిప్యూటీ స్పీకర్‌లో తమకుజరిగిన తీవ్రపరాభవం ఫలితంగా మందుగా నే సభనుండి వాకౌట్ చేశారు.

కమ్యూనిస్టు సభ్యుల వాకౌట్

డాక్టర్ కట్జూ తన బిల్లును ప్రతిపాదించుతూ మాట్లాడుతూ ఉండగా ప్రతిపక్షసభ్యులు కరతాళధ్వనులతో అడ్డుపడుతూన్నారు. ఇలా జరుగుతూ ఉండగా ఒక సందర్భంలో కమ్యూనిస్టుపార్టీ నేత శ్రీ కె. కె. బాలును డిప్యూటీ స్పీకర్ కూర్చోబెలుసింగ్ గద్దించాడు. దానిపై కమ్యూనిస్టుపార్టీ ఉపనాయకుడు ప్రొఫెసర్ హీరేన్ ముఖర్జీ లేచి "మేము ఇక్కడ ఏదో బిక్షంలోసం కూర్చున్నపిల్లలంకాము. సభాధ్యక్షుడు సభ్యులపట్ల ఈ రకంగా ప్రవర్తిస్తారని మేమెన్నడూ భావించలేదు" అని అన్నారు.

ప్రొఫెసర్ ముఖర్జీ అన్నమాటలు చాలా అభ్యంతరకరంగా ఉన్నాయంటూ వెంటనే ముఖర్జీ సభనుండి బయటకు వెళ్ళిపోవాలన్నారు. దానితో కమ్యూనిస్టు సభ్యులంతా ప్రొఫెసర్ ముఖర్జీవెంట ఒక్కుమ్మడిగా అనుసరించారు.

ఆ తరువాత హిందూమహాసభ సభ్యుడు శ్రీ యస్. సి. చటర్జీ ఇలాంటి పరిస్థితి సభలో జరగడం బాగుండలేదని డిప్యూటీ స్పీకరుకు విజ్ఞప్తిచేశారు. దానిపై డిప్యూటీస్పీకర్ ప్రొఫెసర్ ముఖర్జీ మరల సభలోకివస్తే తనకభ్యంతరం లేదన్నారు. కాని కమ్యూనిస్టు సభ్యులెవరూ సభలోకివచ్చి నోటీచర్చలో పాల్గొనలేదు.

డాక్టర్ కట్జూ, బిల్లుపై ప్రసంగిస్తూ ఈ చట్టం అమలుజరిగిన తరువాత కూడా పత్రికలకు బాగుపడలేదనీ, కొన్ని పత్రికలు అసభ్యకరమైన వార్తలను ప్రచురించుతూ నేనున్నానని తెలిపాయి. కళ్యాణి కాంగ్రెసు మహాసభ సందర్భంలో తన సౌకర్యాలకోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందనీ, రాత్రిపూట విమానంపై కలకత్తాలో విశ్రమించారాదనడానికి కూడా ఏర్పాట్లున్నాయని ఒక పత్రిక ప్రచురించిన వార్తను ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రధానమంత్రికి వ్యతిరేకంగా కొన్ని అసభ్యకరమైన వార్తలు కొన్ని పత్రికల్లో ప్రచురించబడినాయనీ అందువల్ల ఈ చట్టం పొడిగించడం అవసరమని వాదించారు.

అవమానకరమైన చట్టం

శ్రీ కె. యమ్. పల్లధారస్ (పి. సో. మద్రాసు) ఒక సవరణను ప్రతిపాదించుతూ ఈ బిల్లును ప్రజాభిప్రాయానికి పంపించాలని కోరారు.

ఆయన చర్చను ప్రారంభిస్తూ స్వతంత్ర దేశంలో ఇలాంటి చట్టం అమలులో ఉండటం అవమానకరమన్నారు. ఈ అవమానాన్నుండి పత్రికలను కాపాడవలసిన బాధ్యత ప్రజాతంత్ర వాదులందరిపైనా కలదన్నారు. పత్రికలు అసభ్యకరమైన వార్తలను ప్రచురించితే మామూలుచట్టాల ప్రకారం అవసరమైన చర్య తీసుకోవచ్చునన్నారు.

శ్రీ యస్. సి. చటర్జీ (హిందూ మహాసభ) మాట్లాడుతూ కట్జూ బిల్లు పత్రికలవారిని ఒక నేరస్తుల జాతిగా పరిగణించుకున్నదని విమర్శించారు. నేరస్తులకు మామూలుచట్టాలు వర్తించనట్లే పత్రికలవారికి కూడా మామూలు చట్టాలు చాలవని మంత్రిగారి అభిప్రాయం కాబోలునని వ్యాఖ్యానించారు.

పత్రికా విచారణ సంఘం తన నివేదికను మేనెలలో ప్రచురిస్తున్నదని అది వచ్చేవరకూ ఈబిల్లును ప్రతిపాదించడం మానివేయాలని ఆయన కోరారు.

వాగ్దాన భంగం

డాక్టర్ ఎ. కృష్ణస్వామి (స్వతంత్ర) మాట్లాడుతూ యీ బిల్లును తాను పూర్తిగా వ్యతిరేకిస్తున్నానని తెలియజేశారు.

ఆయనిలా అన్నారు:

క్రిందటిసారి ఈ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు సభలో తీవ్ర ప్రతిఘటన వచ్చింది. పత్రికా స్వాతంత్ర్యంకోసం నలుగురు ముఖ్యులు పోరాడారు. వారిలో కీర్తిశేషులైన శ్యామప్రసాద్ ముఖర్జీ, కీర్తిశేషులైన కళ బంధు గుప్త, పండిట్ లక్ష్మీకాంతమైత్రీ, పండిట్ రామ్ కిషన్ భార్గవా గార్లున్నారు. అప్పుడు మంత్రిగా ఉన్న రాజగోపాలాచారి బిల్లును ఆమోదించవలసిందిగా అభ్యర్థించుతూ, ఆచరణలో ఈ చట్టాన్ని అమలు జరపమని వాగ్దానం చేశారు. అలాంటి పరిస్థితులలో నేడు దాన్ని పొడిగించడానికి బిల్లును ప్రవేశపెట్టవలసిన అవసరం ఏమి వచ్చిందని నా ప్రశ్న.

కాంగ్రెసు సభ్యుడు వెంకట్రామన్ బిల్లును బలపరుస్తూ మాట్లాడారు.

శ్రీ జోకిం ఆల్వా (కాంగ్రెసు - బొంబాయి) ప్రసంగిస్తూ మన పత్రికలు దీర్ఘకాలం విదేశీయులకు నిరంకుశ

2 లక్షల 70 వేల ఎకరాల పంటకు ప్రమాదం

గోదావరి పశ్చిమ డెల్టాలో కనివినీ ఎరుగని నీటి కొరత

(విశాలాంధ్ర విలేఖరి)

తణుకు, మార్చి 11

గోదావరి నదిపై సమీపంలో వచ్చిన ఇసుక మేటలు తవ్వించుటలో అధికారులు చేసిన అశ్రద్ధ ఫలితంగా, పశ్చిమ డెల్టాలోనేడు 2 లక్షల 70 వేల ఎకరాల పంట పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఏర్పడింది.

కృష్ణానదిపట్టుకు గండికడితే కృష్ణ లక్షలాది ఎకరాల పంటకు ఎంత తీవ్ర ప్రమాదం ఏర్పడిందో అట్టి ప్రమాదమే నేడు పశ్చిమగోదావరి డెల్టాకు ఏర్పడిందని పరిశీలకులు అంటున్నారు.

పశ్చిమడెల్టా మొత్తంలో 500 కాలువ వెడల్పున మైలున్నర పొడవున ఇసుక మేటలు ఏర్పడుట వలన నీటిసరఫరా పూర్తిగా దెబ్బతిని పోవుటే ఇంత విపరీత పరిస్థితి ఏర్పడటానికి ప్రధాన కారణం.

గోదావరి నదిపై తగ్గిన పంటకే అండర్‌స్లూయిస్‌లు ఎత్తినట్లయితే కొంత వరకు ఇసుకమేటలు వేయకుండా ఆగేది. అంతేగాక నదిపై తగ్గినతర్వాత చేయించవలసిన సర్వేను కూడా అధికారులు చేయించినట్టు కనబడదు. తీరా నీరు తగిలి ఇసుకమేటలు బైటపడిన తర్వాతగాని అధికారులు కళ్ళు తెరవలేదు. అధికారులు నిద్రలేచేసరికి డెల్టా అంతటా నీటి కొరతతో హాహాకారాలు వ్యాపించాయి.

3 మోటారు పంపులు, మూడు డ్రెడ్జర్లు, 12 గం పనిచేస్తే 1 డిగ్రీయల్ మాత్రమే నీటి మట్టం పెరిగినదంటే, మట్టం 4 అడుగుల వరకు పెరగటానికి, డెల్టాకు నీటిసరఫరా తిరిగి ప్రారంభం కావటానికి ఎంతకాలం పడుతుందో, ఇప్పటి కళ్ళముందే ఎండిపోతున్న పంటలకు నీరు ఎప్పటికి అందుతుందో ఎవరూ చెప్పలేకుండా ఉన్నారు.

అపార నష్టం

ఇక నందర్భంలో తూర్పు సెంట్రల్, పశ్చిమడెల్టాలకు మామూలు పంటలువారీగా నీరు విడగట్టే సమస్య కూడా సంభవించింది.

ఫిబ్రవరి 19 వ తేదీ లగాయతు 24 వ తేదీ వరకు తూర్పు డెల్టాకు నీటి పంపకం జరిగింది. 24 వ తేదీనుండి పశ్చిమ డెల్టాకు పంపు వచ్చింది.

కాని 27 వ తేదీన 3 అడుగులమాత్రమే నీటి మట్టం ఉండటంవలన డెల్టాకు నీరు సరఫరా కాలేదు. కనీసం 4 అడుగుల మట్టం ఉంచేకాని డెల్టా కాలువలకు నీరు అందదు. ఈ నీటి కొరతవలన పంటలు నష్టమైతే ప్రభుత్వానికి రు. 20 లక్షల నీటి తీరువా నష్టంవస్తుందని తెలుస్తున్నది.

డెల్టాలో ఆ మూలనుంచి యీ మూలకు యీ ప్రమాదం గురించి రైతాంగ ప్రజలు తల్లడిల్లి తూంచేసి ఇంతవరకు అధికారులు చర్యరచర్య ఏమీ తీసుకోలేదు. చీఫ్ ఇంజనీయరు కాని, మంత్రులెవరూ గాని పరిస్థితులు పరిశీలించేందుకు రాలేదు. రెవెన్యూ, పిబ్లు డి. శాఖాధికారులు వెంటనే తక్షణచర్యలు తీసుకోకపోతే పశ్చిమడెల్టా పంటంతా నశించిపోతుందని సర్వత్రా భయపడుతున్నారు.

దీనికితోడు ఈ సంవత్సరం 24 వేల ఎకరాల అదనపు దాళువా సాగు అనుమతించబడింది. మామూలు దాళువాకే సరిగా నీరు లభ్యమాని పరిస్థితిలో ఇన్నివేల ఎకరాల అదనపు దాళువ యివ్వడంవలన పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారైంది. కాంగ్రెసు మంత్రులు, భూస్వాములు వారివీజాట్లు తత్తడికి లొంగి నీరున్నా, లేకపోయినా సరేనని దాళువాలకు అనుమతి ఇచ్చారు.

రైతు సంఘ ప్రతినిధులు పి. డబ్లు. డి, రెవెన్యూ అధికారులను కలుసుకొని ఏ పరిస్థితులు తీవ్రతను తెలియజేశారు. ఇసుక మేటలు తవ్వించుటలో ఇసుక మేటలు తవ్వించుటలో అవసరమైతే సైనికులనూ కూడ నూచన చేశారు.

(వి. వి.)

బజ్జూరు ధరలు

విజయవాడ, మార్చి, 11

(సాయంత్రం గం. 3-0)

ధాన్యం ధరలు

166 పౌ. బస్తా	పాత		కొత్త	
24 నెంబరు రు.	30	0 0	24	8 0
తుకగన్నాలు	28	0 0	21	8 0
12 నెంబరు	25	0 0	20	12 0
అమ్మకాలు	24	8 0	20	8 0
కడపలు	23	8 0	20	4 0
కొబ్బరిపుణి	23	8 0	20	4 0

బియ్యం ధరలు

246 పౌ॥ బస్తా	పాత		కొత్త	
24 నెంబరు	68	0 0	56	0 0

"అల్లావుద్దీన్, మాజిక్ దీపం" చిత్రాన్ని సమర్పించిన బసంత్ పిక్చర్స్‌వారి మరో గొప్ప చిత్రరాజం "అరేబియన్ నైట్సు" నుండి వెండి తెరమీద యింతవరకు చూడని మరోఅద్భుతమైన కథ

నేడే మొదలు

శేషమహల్- విజయవాడ

వినాయకసినిమా- నెల్లూరు

న్యూపిటీటాకీస్- గుంటూరు

సెలెక్ట్ టాకీసు- విశాఖపట్నం

పూర్ణా - విజయనగరం

—గుల్—సనోబార్

తారాగణం:

శ్యామా, మమ్మీకపూర్, ఆగా మొదలగు నటించిన చిత్రం

26 - 3 - 54 నుండి

కృష్ణాపిక్చర్ ప్యాలస్	-	రాజమండ్రి
ప్యాలస్ టాకీస్	-	కాకినాడ
వృందావన టాకీస్	-	బందరు
వెంకటేశ్వర టాకీస్	-	తెనాలి

— గుడ్విన్ రిలీజ్ —

బ్రిటిష్ గయానాలో ప్రభుత్వపు తప్పుడు కేసులకొక చెంపపెట్టు

జార్జిటౌన్, మార్చి 10

బ్రిటిష్ గయానాలోని బ్రిటిష్ ప్రభుత్వం కాలాగ్రీడ్ అనే 'పీపుల్స్ ప్రోగ్రెసివ్ పార్టీ' ప్రముఖునిపై మోపిన రాజద్రోహ నేరాన్ని న్యాయస్థానం నిరాకరించింది. 11-1 ఓటుతో జ్యూరీఆతనిని నిర్దోషి అని నిర్ణయించింది.

పంజాబ్ అసెంబ్లీలో ముగ్గురు కాంగ్రెసు సభ్యులు ఆ పార్టీని వదలి గాంధీ జాతీయ కాంగ్రెసు గ్రూపులో చేరారు.

♦ ♦ ♦

పాకిస్తాన్‌కు అమెరికా సైనిక సహాయం ఇస్తున్నందుకు భారత కైస్తవసంఘం విచారం వెలిబుచ్చింది.

సంపాదకులు, ముద్రాపకులు, ప్రచురణకర్త:—కాళుగడ్డ రాజగోపాలరావు:—మాత్రమ స్వతంత్ర కళ్ళపరిస్సు లిమిటెడ్ వారి స్వతంత్రఆస్తి ప్రింటర్స్ బకింగ్‌హామ్‌పేట, విజయవాడ. సంపాదకవర్గం:—మోటూరి హనుమంతరావు, [అధ్యక్షులు] కంఠంపాటి సత్యనారాయణ, కాళుగడ్డ రాజగోపాలరావు